తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

9 మార్చి 2025

సంపుటి : 254

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## గుజరాత్ కాంగ్రెస్‌పై బీజేపీ ప్రభావం

సగం మంది కాంగ్రెస్ వారు బీజేపీతో ములాఖత్

రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

గాంధీనగర్

గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీంగా

-మిగతా 2 లో




# మహిళా శక్తితో రాష్ట్రానికి చంద్రగ్రహణం వీడింది

- ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ పాలన వచ్చింది
- అన్నగా మాటిస్తున్నా..కోటీశ్వరులను చేస్తా
- అన్ని రంగాల్లో మహిళలు సాధికారత సాధించేలా పనులు అప్పగింత
- మహిళాశక్తి సభలో సీఎం రేంవత్ రెడ్డి

హైదరాబాద్,తరంగాలు

ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్రగ్రహణం తొలగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు.

-మిగతా 2 లో



## రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

- నితిన్ గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం
- 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం
- ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు
- త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,తరంగాలు

రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి

-మిగతా 2 లో



## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే

- బీజేపీకి బీ టీమ్‌గా మారిన బిఆర్ఎస్
- అఖిలపక్షం పెట్టండని అంటూ..దుమ్మా కొట్టారు
- రెండుపార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క

హైదరాబాద్,తరంగాలు

బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని మరోమారు స్పష్టమయ్యిందని మంత్రి సీతక్క అన్నారు. బిజెపికి తోకపార్టీగా బిఆర్ఎస్ తయారయ్యిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఎంపీలు హాజరుకాకపోవడంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీం అని మరోసారి రుజువైందన్నారు. కేసులు ఉన్నాయి కాబట్టే వారు కేంద్రంపై పోరాటం అంటే

-మిగతా 2 లో



## రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి

- అఖిలపక్ష భేటీలో డిప్యూటి సీఎం భట్టి పిలుపు

హైదరాబాద్,తరంగాలు

రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపిలుపునిచ్చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం ఎంపీలతో ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయాలపై చర్చించి విపులంగా బుక్‌లెట్ తయారు చేసినట్టు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్ల భారాస

-మిగతా 2 లో

# అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

- రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది
- కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్
- రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం

హైదరాబాద్,తరంగాలు

కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్

-మిగతా 2 లో



## సమస్యలపై చర్చిద్దాం ఢిల్లీకి రండి


అక్కడ అఖిలపక్షం పెడితే తేలుస్తాం

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపీ రఘునందన్ సవాల్

హైదరాబాద్,

ఎంపీల మీటింగ్ కి బీజేపీ ఒక్కటే కాదు ఏ పార్టీ హాజరు కాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. రాష్ట్ర ప్రజల హక్కుల కోసం, వాట కోసం కొట్లాడేది బీజేపీ తప్ప ఎవరు లేరన్నారు. మమ అనిపించుకునేందుకే సమావేశం నిరహించారని చెప్పారు.. ఢిల్లీ వేదికగా చర్చ చేద్దాం.. 28 అంశాల్లో ఏవేవి పెండింగ్ లో ఉన్నాయో చర్చ చేద్దాం.. ఢిల్లీలో పెట్టండి మీటింగ్ అని రఘునందన్ సవాల్ విసిరారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. రండి ఢిల్లీకి చర్చ చేద్దాం,

-మిగతా 2 లో



## మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

- అరకు కాఫీ..మరో స్టార్ బక్స్ కావాలి
- మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం
- మార్కాపురంలో మహిళా దినోత్సవంలో సీఎం చంద్రబాబు

ఒంగోలు,తరంగాలు

మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారుఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు.

-మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# మహిళాశక్తితో రాష్ట్రానికి చంద్రగ్రహణం వీడింది

(మొదటి తరువాయి)

'ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందని అన్నారు.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదని అన్నారు.. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం అని వివరించారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా' అని సీఎం అన్నారు.

గత పదేళ్లు రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని.. ఇప్పుడు చంద్రగ్రహణం అంతరించడంతో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ఇందిరమ్మ పాలన రావాలని మహిళలు కోరుకున్నారని.. వారి కోరిక తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలన మధ్య ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మహిళలను అన్ని రంగాల్లో విస్మరించిందని.. కేసీఆర్ మొదటి టర్మ్‌లో ఆయన కేబినెట్‌లో ఒక్క మహిళా కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శమని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయ సంఘాల్లో ఉన్నారని.. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణ వారికే అప్పగించామని తెలిపారు.

గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతను కూడా మహిళా స్వయం సహాయ సంఘాలకే ఇచ్చామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, గోడౌన్లు కట్టించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేస్తామని.. ఇందుకోసం ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో మా ఆడబిడ్డలు పోటీపడేలా చేస్తామని పేర్కొన్నారు.

ఎండకు పంటలు ఎండిన బీఆర్ఎస్ నేతలు నన్ను తిడుతున్నారు.. ఎక్కడ చిన్నా ప్రమాదం జరిగినా నన్నే దూషిస్తున్నారు.. తనను తిడుతూ బీఆర్ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు. ఈ వేదికపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరులు పల్గొన్నారు.

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

(మొదటి తరువాయి)

చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు.
హైదారాబాద్‌-పుణే మార్గంలో బీహెచ్‌ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది. ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం – దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం – విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్ఆర్ఆర్ అంచనా వ్యయం రూ.18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ.300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురుంచి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కొట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న డిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళ్ళు రాజకీయాలు మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హింది నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే ఆప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారం

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే

(మొదటి తరువాయి)

సమయానికి ఎగ్గొడతారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవన్నారు. అందుకే అఖిలపక్ష ఎంపీల సమావేశానికి రాలేదన్నారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పదే పదే కోరే బీఆర్ఎస్ ఈరోజు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్రంపై ఏ విధంగా పోరాటం చేయాలో ఎందుకు చెప్పలేదని మంత్రి విరుచుకుపడ్డారు. అలాగే మాజీ మంత్రి హరీశ్‌రావుపై కూడా సీతక్క ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో ఎకరానికి కోటి పంట ఎలా పండించారో సక్సెస్ ఫార్ములా చెప్పాలన్నారు. 'ఓడిపోయిన మీ ఇంటి మహిళను మండలికి పంపి అదే మహిళా సాధికారత అన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి పావలా వడ్డీ రుణాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు ఫ్రీ బస్సు పెడితే కూడా ఓర్చుకోవడం లేదు. మహిళలను మేము బస్సులకు ఓనర్లను చేస్తున్నాం. హరీష్ రావు నీ కూతురులాగే ఆడబిడ్డలు ఎదగాలని ఆశీర్వదించండి. బీసీ ఉద్యమానికి కూడా తానే చాంపియన్ కావాలని కవిత వచ్చారు.. మేము మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. ఏడాదిలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. కానీ గ్రాడ్యుయేట్స్ బీజేపీకి ఎలా ఓటు వేశారో తెలియడం లేదన్నారు. ప్రచారంలో మేము వెనుకబడ్డం వల్లనే మేము ఓడిపోయాం' అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. అలాగే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు హాజరుకాకపోవడంపై బీజేపీ, బీఆర్ఎస్‌లపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై అఖిలపక్షం పెట్టాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు అన్నాయని.. ఈరోజు ఎంపీల మీటింగ్ కూడా అఖిలపక్షం లాంటిదే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కోసం ఎట్లా వ్యవహరించాలని సొల్యూషన్ కోసం ఎంపీల మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. దానికి బీజేపీ, బీఆర్ఎస్ హాజరుకాలేదన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం పట్ల బీజేపీకి, బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ డైరెక్షన్‌లో నడిచే స్థాయికి బీఆర్ఎస్ దిగజారిపోయిందన్నారు. కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర వదిలేసి ఔట్ సోర్సింగ్‌లో అల్లునికి, కొడుకుకి ఇచ్చారన్నారు. రెండు పార్టీల డ్రామాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సమావేశాన్ని ఎందుకు బైకాట్ చేశారో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ÷ఖజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు తప్ప ప్రజా సమస్యలు పట్టవని విరుచుకుపడ్డారు. బీజేపీ వేసే డ్రామాను బీఆర్ఎస్ కూడా వేస్తోందన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా చర్చకు రావడంతో బీఆర్ఎస్, బీజేపీకి మింగుడు పడటం లేదన్నారు. 'ఒకడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండదని అంటడు. ఇంకొకడు ఎమ్మెల్యేలు ఉండరని అంటడు. రెండు పార్టీల నాయకులు జలసితో రాజకీయ కుట్రలు చేస్తున్నారని అంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రావాల్సిన బిల్లుల కోసం కాంట్రాక్టర్లతో ధర్నాలు చేయిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు పాజిటివ్‌గాపోవాలని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అద్దం దయాకర్ పేర్కొన్నారు.

# మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

(మొదటి తరువాయి)

మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ కావాలన్న ఆకాంక్షను వెల్లడించారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు.

# గుజరాత్ కాంగ్రెస్‌పై బీజేపీ ప్రభావం

(మొదటి తరువాయి)

పని చేస్తున్నారని ÷ర్ అయ్యారు రాహుల్ గాంధీ. బీజేపీకి బీ టీంగా పనిచేస్తున్న వాళ్ళను బయటకు పంపుతామని.. కాంగ్రెస్ లో నేతలకు కొదవలేదని అన్నారు రాహుల్. కాంగ్రెస్ నేతలు పెద్దపులి లాంటివారని.. కానీ ఎవరో వాళ్ళను గొలుసులతోబంధించారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ కు 22శాతం ఓట్లు పెరిగాయని.. గుజరాత్ లో విపక్షానికి 40శాతం ఓటు బ్యాంక్ ఉందని అన్నారు. గుజరాత్ లో 30ఏళ్లుగా అధికారానికి దూరం అవ్వటానికి కార్యకర్తల దగ్గర నుంచి నాయకుల వరకు అందరి వైఫల్యమే కారణమని అన్నారు రాహుల్ గాంధీ. గుజరాత్ లో కాంగ్రెస్ అంచనాలు అందుకోలేకపోతోందని.. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా భయంతో కానీ, సిగ్గుతో కానీ ఈ మాటలు అనడంలేదని రాహుల్ గాంధీ అన్నారు .

# రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి

(మొదటి తరువాయి)

నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఏడాదిగా తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.అయినప్పటికీ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందట్లేదన్నారు. రాష్ట్రానికి లబ్ది చేకూరేలా అవసరమైతే పార్లమెంట్ సమావేశాల్లో అ÷-జడెయిన్ మెంట్ మోషన్ ఇచ్చే అవకాశాలను ఎంపీలకు వివరించామని చెప్పారు. సమావేశానికి రాని ఎంపీలకు బుక్‌లెట్ అందిస్తామన్న భట్టి విక్రమార్క.. అవసరమైతే మరోసారి భేటీ నిర్వహించేందుకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపిలతో పటు, ఎఐఎం ఎంపి అసదుద్దీన్ కూడా పాల్గొన్నారు.

# అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

(మొదటి తరువాయి)

ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరపున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.

# సమస్యలపై చర్చిద్దాం ఢిల్లీకి రండి

(మొదటి తరువాయి)

రేపు పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయి చర్చా చేద్దామన్నారు. ఇచ్చిన హామీలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రం ఏం ఇచ్చిందని చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం వల్లే ఎమ్మెల్సీ ఓడిందని విమర్శించారు.. ఓడినా గెలిచిన ఈ ప్రభుత్వం కి వచ్చిన నష్టం ఏమి లేదని అన్నావు. మేము కష్టపడ్డాం కాబట్టి ఎమ్మెల్సీలో రెండు స్థానాల్లో గెలిచాం. ఆడలేక బీజేపీ- బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేస్తున్నారు. రెండు చోట్ల పెట్టేందుకు కాంగ్రెస్ కు అభ్యర్థులే దొరకలేదు. ఒవైసీకి దమ్ముంటే 16 పార్లమెంట్ నియోజక వర్గాల అభివృద్ధితో పోటీ పడాలి. ఒవైసీ వల్లే ఓల్డ్ సిటీలో చెదలు పట్టింది. ఒవైసీ కి దమ్ముంటే తన పార్లమెంట్ అభివృద్ధిపై చర్చకు రావాలి. స్టాలిన్ అరుస్తున్నారు కాబట్టి రేవంత్ రెడ్డి అరుస్తున్నారు. వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్నాయి కాబట్టి స్టాలిన్ అరిస్తే ఓ లెక్కుంది. రేవంత్ రెడ్డి ఎందుకు అరుస్తున్నారు. 1977 సేన్సెస్ తీసుకొని డీలిమిటిషన్ చేయాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. రేవంత్ రెడ్డి ఢిల్లీలో లేరు, స్టేట్ లో ఉంటారో లేరో తేల్చుకోవాలి? ఎప్పుడు రేవంత్ పదవి పోతుందో తెలియదు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# మహిళలు లక్ష్యంతో ముందుకు పోవాలి







**-నవ సాధికారిక సేవలు అభినందనీయం**
**-టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సులోచనరాణి**
**-నవ మహిళ సాధికార కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 8(తరంగాలు):** మహిళలు అని రంగాల్లో రాణిస్తే సమాజం మరింత అభివృద్ధి జరుగుతుందని టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సులోచనరాణి అన్నారు. నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా నవ మహిళా సాధికార కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సులోచనరాణి



ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ విశిష్టతను తెలుపుతూ ప్రతీ ఒక్క మహిళా ఒక లక్ష్యంతోముందుకు వెళ్లాలని సూచించారు. నవ మహిళా సాధికారత కోసం చేస్తున్న వివిధ కార్యక్రమాలు టైలరింగ్ గార్మెంట్ మేకింగ్ బ్యూటిషియాన్ డిటిపి ట్యాలీ వంటి ఉచిత శిక్షణతో పాటు స్టైపెండ్ చెల్లించి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సహాయపడుతుందని తెలిపారు. నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సి.ఎస్.ఆర్ ఎంజిఎం ప్రసాద్ మాట్లాడుతూ నవ సంస్థ చేస్తున్న వివిధ మహిళా సాధికార కార్యక్రమాల గురించి తెలిపారు. తర్వాత బ్యూటీషన్ శిక్షణను పూర్తి చేసుకున్న స్వాతి, హరిత శోభా మాట్లాడుతూ నవ మహిళా సాధికార సంస్థ తమ లాంటి వారికి ఎందరికో ఉచిత శిక్షణ ఇస్తుందని ఈ అవకాశాన్ని అందరూ మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ శిక్షణ అనంతరం తాము సొంతగా బ్యూటీపార్లర్ ఏర్పాటు చేసుకొని దాని ద్వారా ఆదాయం సమాకుర్చుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ సులోచనరాణి గార్మెంట్ మేకింగ్ తాటి ఆకులతో బుట్టలు తయారు చేసి నగదును సంపాదికున్నవారి ఆ నగదు ను అందచేయడం తో పాటు టైలరింగ్ బ్యూటిషియాన్ విద్యార్థినులకు సర్టిఫికెట్ ను అందచేశారు. తదుపరి నవ మహిళా సాధికార కేంద్రం టీచర్స్ ని సత్కరించారు. అనంతరం డాక్టర్ బి.సులోచనరాణిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.అరుణ, కవిత, స్వరూపరాణి, శిరీష, వివిధ కోర్సులలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి బిజెపి లక్ష్యం

**-బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**
**-లాలు తండాలో మహిళ దినోత్సవం**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మార్చి 8(తరంగాలు):** మహిళల అభివృద్ధి బిజెపి లక్ష్యం అని బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం లాలు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని లాలు తండా గ్రామంలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ మాలోత్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పాల్గొని మాట్లాడుతూ శక్తి స్వరూపునులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. పురాతన కాలం నుండి నేటి వరకు వివిధ రంగాల్లో మహిళలు







పోషించిన కీలక పాత్రలను నొక్కి చెప్పారు. వివిధ వర్గాలకు చెందిన మహిళలకు కేంద్రం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ముస్లిం మహిళలకు బిజెపి న్యాయం చేసిందన్నారు.
బేటి బచావో బేటి పడావో వంటి కార్యక్రమాలు కేవలం నినాదాలకు మాత్రమే కాదని మహిళా అభ్యున్నతికి బిజెపి చేపట్టిన కార్యక్రమమని అన్నారు. మోడీ ప్రభుత్వం చట్టసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా పెరిగిన ప్రాతినిధ్యం నిర్ధారిస్తుందని ఆయన ప్రశంసించారు. బిజెపిలో అత్యధిక సంఖ్యలో మహిళలు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఆధునిక మహిళలు ఈకపై పురుషులపై ఆధారపడి అవసరం లేకుండా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎలక్షన్లో 90 శాతం ఓట్లు మహిళా ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్లు నుండి వచ్చాయని ఇది బిజెపి దార్శనికతపై వారు నమ్మకాన్ని ప్రతిబిస్తోందని వెల్లడించారు. అనంతరం మహిళను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావుల రాము ఏఎన్ఎం బట్టు మంజుల ఆశా వర్కర్లు పద్మ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ,విజయ డైరీలు బకాయిపడ్డ 85 కోట్ల రూపాయల బిల్లులను వెంటనే పాల రైతులకు చెల్లించాలి

**-మార్చి11న జిల్లా కలెక్టరేట్ ముందు పాల రైతుల ధర్నా**
**-తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి మరుపాక యాదయ్య**

**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** పాల రైతులకు మదర్ డైరీ నాలుగు బిల్లులు, విజయ డైరీ రెండు బిల్లులు బకాయి పడ్డ మొత్తం 85 కోట్ల రూపాయలను వెంటనే పాల రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి మారుపాక యాదయ్య సంబంధిత యాజమాన్యాలను డిమాండ్ చేశారు. శనివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కురెళ్ల గ్రామంలో పాల రైతులతో కలిసి ఈనెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సంబంధించినటువంటి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారుపాక యాదయ్య మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత రైతులకు పాడి పరిశ్రమ పెద్ద వనరుగా ఉన్నదని అట్లాంటి ఉపాధినిస్తున్న పాడి పరిశ్రమను పాలక ప్రభుత్వాలు క్రమానుగుణంగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల ప్రభుత్వ సంస్థలైన విజయ డైరీ, మదర్ డైరీలు నష్టాల్లోకి నెట్టి వేయబడుతున్నాయని అన్నారు. దేశీయ పాలను కాకుండా విదేశీ పాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ




పాల రైతులు తీవ్రమైనటువంటి నష్టాలకు గురవుతున్నారని అన్నారు. విదేశాల నుండి దిగుమతి చేసుకునే పాల ఉత్పత్తులపై సుంకాలను పెంచి దిగుమతులను అరికట్టాలని అన్నారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి నటువంటి మదర్ డైరీ సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని అందుకు సంస్థను గట్టెక్కించాలంటే సంస్థ యొక్క ఆస్తులను అమ్మాల్సి వస్తుందని మదర్ డైరీ చైర్మన్ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. రోజుకు లక్ష 15 వేల లీటర్ల పాలను సేకరిస్తున్నటువంటి మదర్ డైరీ సంస్థ యాజమాన్యం వ్యాపారం చేయడంలో తీవ్రంగా విఫలం కావడంవల్లనే సంస్థ నష్టాలకి కారణం అన్నారు. నష్టాల్లో ఉన్న సంస్థని రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్స్ రూపంలో సహకరించాలని కోరారు. సంస్థకు సంబంధించినటువంటి అధికార యంత్రాంగం, సిబ్బంది సంస్థ లాభాల్లోకి వచ్చేందుకు కావలసినటువంటి చర్యలు చేపట్టాలని అన్నారు. విజయ డైరీ ప్రభుత్వ సంస్థ అయినప్పటికీ 15 రోజులకు ఒకసారి ఇవ్వాల్సినటువంటి పాల బిల్లులను ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రోజుకు మూడు లక్షల 50 వేల లీటర్ల పాలు సేకరించే ఇట్టి సంస్థ, సేకరించిన పాలను విక్రయించే వ్యాపారాన్ని పకడ్బందీగా చేసి సంస్థను మరింత లాభాల్లోకి తీసుకురావాలని అన్నారు. పాల ఉత్పత్తికయ్యే ఖర్చులను, పెరుగుతున్న ఇతర ముడి సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని పాల రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, కురెల్ల గ్రామశాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, నార్కట్పల్లి మల్లయ్య, మొరిగని శ్రీనివాసులు,కన్నెబోయిన శంకరయ్య,జోగు కుమార్ , భాషబోయిన నరేష్ ,ఎండీ షకీల్, మరుపాక పరుషరములు ,బి ఐలమ్మ,కె సోమక్కపి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగని వీధి లైట్స్



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్08, (తరంగాలు):** మండలంలోని తిమ్మంపేట గ్రామంలో పాత బొడ్రాయి దగ్గర నెలల తరబడి వెలుగని ఐమాక్స్ లైట్లు. వెలగకపోయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. రాత్రి సమయాలలో బయటికి రావాలంటే భయంగా ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి లైట్స్ వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో తిడుగు గ్రామానికి బస్సు సర్వీసు.


**-20 ఏళ్లుగా బస్సు సౌకర్యానికి నోచుకోని గ్రామస్థులు**
**-మహిళల కష్టాలలు విని వెంటనే స్పందించిన కడియం శ్రీహరి అధికారులతో -మాట్లాడి సమస్యను పరిష్కరించారు**
**-అదే బస్సులో తిడుగు గ్రామానికి వస్తా అంటూ మాట ఇచ్చిన ఎమ్మెల్యే.**



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 08,(తరంగాలు):** హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యేగా క్యాంప్ కార్యాలయంలో జఫర్గడ్ మండలం, తిడుగు గ్రామానికి చెందిన మహిళలు శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిశారు. తమ గ్రామానికి 20 ఏండ్లుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేసారు. మహిళల కష్టాలు విన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సోమవారం నుండి తిడుగు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. వరంగల్ బస్టాండ్ నుండి ఐనవోలు, గరిమెళ్ళపల్లి, తిడుగు, సాగరం గ్రామాల మీదుగా జఫర్గడ్ వెళ్లే విధంగా బస్సురూట్ ఉండాలన్నారు. ఎమ్మెల్యే సూచనలతో అధికారులు బస్సు సర్వీసును వెంటనే ప్రారంభిస్తామని అన్నారు. బస్సు సర్వీస్ ప్రారంభం రోజు తిడుగు గ్రామానికి అదే బస్సులో వస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రపంచ మహిళా దినోత్సవం రోజు తమకు ఎమ్మెల్యే గుడ్ న్యూస్ చెప్పారుఅంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మోటాకొండూర్ మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు తండా కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ..**




**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం శనివారం రోజు భారతీయ జనతా పార్టీ సౌజన్యంతో మండల కేంద్రంలో "అంతర్జాతీయ మహిళా దినోత్సవ" సందర్భంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ తండా కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మోటాకొండూర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు శాలువాతో సన్మానం చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పీసరి తిరుమల్ రెడ్డి, అలేటి నాగరాజు, బాల్ద నర్సింహులు, గడ్డం రమేష్, భూమాండ్ల సతీష్, భూమాండ్ల మురళి, శనిగరం ప్రదీప్ ,గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవం వేడుకలు



**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మరియు పట్టణంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం లభించింది. శనివారం టిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకులు గొర్ల పద్మ, ముక్యర్ల అండాలు, కళ్లెం స్వాతి, మహమ్మద్ రిజ్వానాలను టిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి పూలమాల వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ బాబా, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్ యాదవ్, నాయకులు షేక్ దావూద్, ఎండి యాకుబ్, వాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

## నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ.. చేగువేరా భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ...

చైర్మన్ జి. చంద్రశేఖర్.





**పాలేరు ఆర్సీ08 మార్చి(తరంగాలు)**


ఖమ్మం జిల్లా,పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని చేగువేరా భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పెరిక సింగారం, గట్టుసింగరం, నాయకన్ గూడెం, కిన్నెర శ్రీ కాంత్ , సైదులు ఆధ్వర్యంలో కూసుమంచి ఊర్లల్లో ఆకలితో అలమటిస్తున్న ,పదిమంది వృద్ధాప్యంలో ఉన్న వారి ఇంటి వద్దకే వెళ్లి రెండు నెలలకు సరిపడా బియ్యంతో పాటు నిత్యవసర వస్తువుల (సి బి ఎఫ్ )చైర్మన్ జి. చంద్రశేఖర్ అంద చేయడం జరిగినది. ఇలాంటి నిరుపేదలను ఇప్పటివరకు 680 కుటుంబాలకు సహాయం అందించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మనిషిని మనిషిగా ఏమి ఆశించకుండా నిస్వార్ధముగా ప్రేమించడమే యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.. ఈ కార్యక్రమములో చేగువేరా భూపతి ఫౌండేషన్ బృందం ఘంటా భీమయ్య, సప్పుడి నాని, మాచర్ల కొండలరావు, కొండ సందీప్, గంగాధరి రాధిక, గోపోజు సుధాకర్, హరిత శ్రీ, భాషపొంగు వెంకన్న, ఆ ఊరి స్థానికులు కిన్నెర సైదులు, కిన్నెర శ్రీకాంత్, తంగెళ్ళ నవిత, గోపి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 08,(తరంగాలు ):**
మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి.శనివారం మండల ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.అనంతరం మహిళా సంఘం అధ్యక్షురాలు అంచూరి కమల మాట్లాడుచూ మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించాలని, పురుషుల కంటే మహిళలే అన్ని రంగాలలో రాణిస్తున్నారని వివరించారు.గత తొమ్మిది నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయి ఆత్మస్థైర్యంతో ఉన్న సునీతా విలియంను ప్రతి మహిళా ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అలాగే దాంశెట్టి శ్రావ్యకు సన్మానంఇటీవల కర్ణాటకలోని శృంగేరీలో జరిగిన701 భగవద్గీత శ్లోకాలపై జరిగిన పోటీలలో పాల్గొని 21వేల రూపాయల నగదు బహుమతి పొందిన జఫర్ గడ్ వాస్తవ్యురాలు దాంశెట్టి శ్రావ్యను మహిళా సంఘాలు, అవోపా మండల శాఖ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాలలో మహిళా సంఘం ప్రతినిధులు శ్రావ్య,దొడ్డఉమ, ధనమ్మ, సమత,అంబిక,స్వాతి, అనూష,భాగ్య, సవంతి,గీత, మాధవి,శ్రీదేవి,ప్రావీణ్య,వ ాధవి,విశాలి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లి బ్రిడ్జికి ఇరువైపులా కంకర పరచి తారు మరచిన ఆర్&బి అధికారులు







-కంకర వలన ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
-ప్రభుత్వాలు మారినా మారని రోడ్లు
-కొద్ది పనికి సంవత్సరాల కాలం తీసుకోవడం ఏమిటి అని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు, వాహనాల యాజమానులు.

**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం కాటపల్లి గ్రామ పంచాయతీ పరిధి నుంచి వెళ్లిన మోత్కూర్-రాయిగిరి ఆర్ & బి రోడ్డు కాటేపల్లి సమీపంలోని బ్రిడ్జికి ఇరువైపులా తారు వేయకుండా కంకర మాత్రమే పరచిన రోడ్డులో రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలలోకి వెళితే భువనగిరికి చెందిన జామ జయశంకర్ ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు. వారు శనివారం రోజు ఉదయం సుమారు 6 గంటలకు స్కూలు పిల్లలను టూర్ కు తీసుకపోవడానికి బయలుదేరి వెళుతుండగా కాటేపల్లి గ్రామం లోని అసంపూర్తిగా కంకర తేలి ఉన్న రోడ్డులో ప్రమాదం చోటుచేసుకుంది. తను వెళుతుండగా సడన్గా కంకర రోడ్లోకి వెళ్లాక తెలియకుండానే కారు కింద పడిపోవడం వలన కారుకు డ్యామేజ్ అవ్వడం జరిగింది. కానీ ఉపాధ్యాయులు జయశంకర్ కు అదృష్టవశాస్తూ ఏమి కాలేదు.సంఘటన జరిగిన స్థలానికి చేరుకున్న పోలీసులు పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు సేకరిస్తున్నారు. అయితే అక్కడికి ప్రజలు చేరుకొని ఇలాంటి ప్రమాదాలు చాలా చోటు చేసుకుంటున్నాయని వాటిని నిరోధించడానికి తారురోడ్డు తొందరగా వేయవలసిన ఆవశ్యకత ఉందని అంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ మిగిలిన దానికి తారు వేసిన ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉంటుంది అని గ్రామస్తులు అంటున్నారు.

## పేద ప్రజల పెన్నిధి ఆదర్శ నాయకుడు రాయల నాగేశ్వరరావు

-విగ్రహాన్ని ప్రారంభించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ...



**పాలేరు ఆర్సీ 08మార్చి (తరంగాలు**
పాలేరు నియోజకవర్గంలో పిండిప్రోలు గ్రామంలో శనివారం ఉదయం జరిగిన రాయల నాగేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ, నిజాం నిరంకుశ దోపిడి పాలనను అంత మోదించే లక్ష్యంతో , ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామ్యమై అనేక త్యాగాలు చేసి మట్టి మనుషులను పోరాట యోధులుగా బలిసిన ఆ పోరాట వారసత్వాన్ని తన కుటుంబంలో రాయల వెంకటనారాయణ. రాయల అప్పయ్య. రాయల సుభాష్ చంద్రబోస్. రాయల నాగేశ్వరరావు. రాయల చంద్రశేఖర్. యువకులుగా ఉన్నప్పుడు విప్లవాన్ని ఉనికి పుచ్చుకొని ఎమర్జెన్సీ కాలంలో గోదావరి విప్లవ రాజకీయ ప్రవేశించారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య. సిపిఎంఎల్ మాస్ లైన్ జాతీయ నాయకురాలు రూమ్ పిండిప్రోలు గ్రామంలో అమరుడు రాయల నాగేశ్వరరావు రెండో వర్ధంతి .సభకు ముందు అజ్ఞాత సూర్యుడు అడవి బిడ్డ ప్రతిఘటన ఉద్యమ నాయకుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవి అన్న విగ్రహానికి పూలమాల అర్పించి నా సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య ఆవిష్కరించారు..రాయల నాగేశ్వరరావు రెండో వర్ధంతికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిండిప్రోలు గ్రామ కార్యదర్శి పులుగుజు వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన సభలో కామ్రేడ్ గుమ్మడి నరసయ్య .కే రామ పాల్గొని మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలంలో గోదావరి లోయ విప్లవ రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజా సంబంధాలను మెరుగుపరిచేందుకు పార్టీని అభివృద్ధి చేశాను అంకితమై పని చేశారని పోలీసు నిర్బంధాలను పెత్తందారుల ఆగడాలను ముఖ్యంగా దమ్మెగూడెం నాగేశ్వరరావు అరాచకాలకు వ్యతిరేకంగా యువకుల్లో స్ఫూర్తిని మించి ప్రజలను కూడగట్టి పోరాటం చేశారని అన్నారు.రాయల నాగేశ్వరరావు ప్రజాపాల డివిజన్ నాయకులుగా ఎదిగి 1981లో మొదటిసారిగా సర్పంచ్గా ప్రజలు గెలిపించుకున్నారని 1988లో, 1995లో ఎంపీటీసీగా ఎన్నికై తిరిగి సర్పంచిగా ప్రజలు గెలిపించుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారని వారు కొనియాడారు. రాయల నాగేశ్వరరావు ఆదర్శ కమ్యూనిస్టుగా మల్లెపువ్వు వలె తెల్లగా మెరిసే ప్రజాప్రతినిధిగా గ్రామ అభివృద్ధి కోసం అనునిత్యం శ్రమించి గ్రామంలో హై స్కూల్, జూనియర్ కళాశాల, పశువుల సంత, పశువుల ఆస్పటల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, షాపింగ్ కాంప్లెక్స్, వాటర్ ట్యాంకులు, తాగునీటి వసతి కొరకు బావులు తవ్వడం కరువు మండలంగా ఉన్న తిరుమలాయపాలెం మండల అభివృద్ధికి ప్రత్యేక నిర్మించిన నాయకుడని.

.. పేదలు దళితుల పట్ల ప్రత్యేక అభిమానం కలిగిన మనిషి వారికి ఆత్మబంధువుల మారారని కుట్రలు, కుతంత్రాలు, మాయలు, మర్మాలు ఎరగని మహానీయుడు రాయల నాగేశ్వరరావు అని అన్నారు.

రాయల వెంకట్ నారాయణ అడుగుజాడల్లో కామ్రేడ్ రాయల అప్పయ్య. రాయల సుభాష్ చంద్రబోస్. రాయల నాగేశ్వరరావు. రాయల చంద్రశేఖర్. కల్లూరు వాసయ్య. రాయిండ్ల గురవయ్య. రాయిండ్ల చంద్రయ్య. షేక్ చిన్న మల్సూర్ పెద్ద మల్సూరు తెలంగాణ సాయుధ పోరాట యోధులతో కలిసి పోరాటం చేసిన యోధుడు నాగేశ్వరావు అని గుమ్మడి నరసయ్య. కే రామ వారి సేవలను గుర్తు



చేశారు.9 మార్చి 2025న రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సభ ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో విజయవంతం చేయాలని సభకు ముందుగా పెవిలియన్ p గ్రౌండ్ నుండి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని యువకులు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ కార్యక్రమంలో గుర్రం అచ్చయ్య. పుసులూరి నరేందర్. కమ్మ కోమటి నాగేశ్వరరావు. బండెల వెంకయ్య. తిమ్మిడి హనుమంతరావు. సోమనపల్లి వెంకటేశ్వర్లు. ఆరంపల వెంకన్న. కూసు ఆర్ శివలింగం.రాయల రవికుమార్. జి రామయ్య. మల్లీది నాగేశ్వరరావు. కోలేటి నాగేశ్వరరావు. బానోత్ శంకర్. ఎడ్లపల్లి నవీను. గోకినపల్లి సరోజిని. గొడుగు విజయ్. పుసులూరి పుల్లయ్య. రాయల రాజా. కత్తుల మల్లయ్య. కలపాల జయమ్మ. వీరబాబు. చామకూరి రవి. నామ అప్పారావు. పరికపల్లిమధు. ఉన్నావ్ నరేష్. తదితరులు పాల్గొన్నారు....

## అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే

-బీర్ల అయిలయ్య

**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ పాటశాలలో మహిళ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం మహిళలను సన్మానించి కేక్ కట్ చేసి మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఎక్క డైతె స్త్రీలు పూజింపబడుతారో అక్కడ సమాజం గొప్పగా అభివృద్ధి చెందుతుంది.మహిళలను గౌరవించడం అంటే మన తల్లులను మనం సన్మానించుకోవడమన్నారు.ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి మహిళను లక్షాధికారిని చేయడం కొసం ఎన్నో కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం చేస్తుందన్నారు.





# అద్భుత నిర్మాణం కోటగుళ్ల దేవాలయం

**-శిల్ప సంపద ముగ్దుల్ని చేసింది**
**-పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ విద్యార్థులు**



**గణపురం మార్చి 08 తరంగాలు:** కోటగుళ్ళు దేవాలయ నిర్మాణం ఎంతో అద్భుతమని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాకతీయుల శిల్పకళ వైభవ సముదాయాన్ని (కోటగుళ్ల)ను శనివారం హైదరాబాదు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సాంస్కృతి, పర్యాటకశాఖ, తెలుగు శాఖ విద్యార్థులు 40 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎంఏ శ్రీనివాసన్, ఈ యాదగిరి గౌడ్ నేతృత్వంలో సందర్శించి అధ్యయనం చేశారు. చరిత్రను తెలుసుకోవడం వాటిని పరిరక్షించి భావితరాలకు అందించడం కోసం తాము రెండు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాకతీయుల కట్టడాలను సందర్శించి అధ్యయనం చేస్తున్నట్లు ప్రొఫెసర్లు తెలిపారు. ట్రిపుల్ టి నగరం(టౌన్, టెంపుల్ ట్యాంక్) గా కాకతీయుల కాలంలో గణపురం వైభవోపేతంగా విలసిల్లిందని, కాకతీయుల నిర్మాణాల్లో ఘణపేశ్వరాలయ సముదాయం (కోటగుళ్ళు) ఎంతగానో ప్రాశస్త్యాన్ని పొందాయని, చారిత్రక గణపురం, గణపేశ్వరాలయ సముదాయం, గణప సముద్రాల చరిత్రను సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్, కోటగుళ్ల గైడ్ తాళ్లపల్లి యుగేందర్ గౌడ్ లు వారికి వివరించారు కోటగుళ్ల అపురూప శిల్ప సంపద తమ ఎంతో ముగ్ధుల్ని చేసిందని యూనివర్సిటీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. మరోసారి కోటగుళ్లను సందర్శిస్తామని వారు ఈ సందర్భంగా అన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు మిగిలేది కన్నీళ్లే:సిపిఐ




**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం శనివారం రోజున చాడ ముత్తిరెడ్డిగూడెం నాంచారి పేట కదిరేనిగూడెం తాళ్లబావి కొండాపురం గ్రామాలలో రైతులు వరి పంటలు వేసి ఎండిపోయిన గ్రామాలలో భారత కమ్యూనిస్టు పార్టీ రైతు సంఘం మండల సమితి ఆధ్వర్యంలో వరి పంటలు వేసి ఎండిపోయిన రైతులకు ఎకరాకు నష్టపరిహారంగా 25 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి గాదేగాని మాణిక్యం, రైతు సంఘం నాయకులు పైళ్ల రామ్ రెడ్డి, నల్ల యుద్ధవరెడ్డి, గంగాధర్ ,రాజయ్య, పైళ్ళ లింగారెడ్డి, బొడిగం సుదర్శన్, మంచాల సుదర్శన్, వీరితో కలిసి వివిధ గ్రామాలలో పర్యటించి నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సంబంధిత జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి సంబంధిత వ్యవసాయ అధికారుల ద్వారా ఆయా గ్రామాలలో నష్టపోయిన పంటలను పరిశీలించి ప్రతి రైతుకు తగు న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాంపై ఉన్నదని కన్నీళ్లు పెడుతున్న రైతన్నలకు భరోసానిస్తూ కోతలకు వచ్చిన పంటలకు నీరు అందక కరెంటు సరఫరాలో లోవోల్టేజీతో మోటర్లు సరిగా నడవక పూర్తిగా ఎండుతున్నవని అన్నారు. ఈ ఆలేరు నియోజకవర్గం ప్రాంతానికి గోదావరి నది కాళేశ్వరం నది జలాలే శరణ్యమని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన ఇప్పటి వరకు ఈ ప్రాంత రైతాంగానికి సరిపడా నీరు అందించలేని పరిస్థితుల్లో ఉన్నారని ఈ ప్రాంతానికి సంబంధించిన బునాదిగాని కాలువకు నిధులు కేటాయించినా కూడా ఇప్పటివరకు కూడా ఆ ప్రాంతంలో పనులు చేయకపోవడం ద్వారానే ఆ ప్రాంత రైతన్నలకు నీరు అందక పెట్టిన వరి పంటలు ఎండిపోయిన సందర్భంగా రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నష్టపరిహారాన్ని ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ ద్వారా తక్షణమే అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుంది అని రైతులకు భరోసా ఇచ్చారు.

# టాలెంట్ టెస్ట్-2025లో విజయం సాధించిన విద్యార్థులకు నగదు, మెమోంటోలు బహూకరణ





**-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా అందచేత**





**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఫిబ్రవరి 25న జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్-2025 లో వివిధ పాఠశాలల నుండి పాల్గొని తమ ప్రతిభను కనపర్చి విజయం సాధించిన విద్యార్థులకు జనని స్వచ్ఛంద సేవా సంస్థ సారథ్యంలో శనివారం రోజు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా నగదు బహుమతి మరియు మెమోంటో బహుకరణతో పాటు మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు ప్రిన్సిపాల్ దూసరి మంజుల, ఏకాశీల హై స్కూల్ ప్రిన్సిపాల్ ఇందిరా, ఎవరెస్ట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ అనితలను శాలువాతో ఘనంగా సత్కారించడం జరిగింది. ప్రథమ బహుమతి ఎ ఆర్యన్,ద్వితీయ బహుమతి పి రాంచరణ్ రెడ్డి, తృతీయ బహుమతి సిహెచ్ సాయి ప్రసన్నలు అందుకున్నారు. ఈ బహుమతి బహుకరణ కార్యక్రమంలో జెఎస్ఎస్ చైర్మన్ మైదం భాస్కర్,జెఎస్ఎస్ అధ్యక్షులు పేరపు ఆనంద్, టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కుంతావత్ కమలాకర్, రాష్ట్ర కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు జనగామ ఉపేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ ఏజాజ్ మరియు సంస్థ సభ్యులు ఆలేటి శ్రీకాంత్,మద్దురి శ్రీకాంత్,జూకంటి క్రిష్ణ,పల్ల హరీష్,జూకంటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గం కాంట్రాక్టర్ వైఖరికి నిరసనగా మత్స్యకారుల ఆందోళన




**గణపురం, మార్చి 08 తరంగాలు:** గణప సముద్రం సరస్సు పాలకవర్గం, కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ శనివారం సాయంత్రం మత్స్య కార్మికులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. శనివారం గణప సముద్రం సరస్సు సొసైటీ పరిధిలోని మత్స్య కార్మికులు దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకవర్గం కాంట్రాక్టర్లు ఒకటై తమ పొట్టగొట్టాలని చూస్తున్నారని చెరువులో గతంలో ఉన్న చేపలను కాంట్రాక్టర్ తమతో పట్టించి అతి తక్కువ ధరకు తరలించేందుకు కుట్ర జరుగుతుందని కార్మికులు ఆరోపించారు. కాంట్రాక్టర్ పాలకవర్గం కనుసనల్లో చెరువులో వేసిన చేప పిల్లలు ఎదగలేదని కేవలం ఏడు నెలల్లో చేపలు పట్టడం సాధ్యం కాదని గతంలో ఉన్న చేపలని వారు తరలించుకుపోయే ప్రయత్నం చేస్తున్నారని మత్స్య కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వరప్రసాదంగా ఉన్న గణపసముద్రం సరస్సును కాంట్రాక్టర్ కు ధారా దత్తం చేయాలని చూస్తున్నారని. దీంతో వందలాది మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఇప్పటికే 7 నెలలుగా చేపల వేటకు వెళ్లక తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం నిర్ణయంతో మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ లు స్పందించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కార్మికులు విజ్ఞప్తి చేశారు.

# ఆలేరు పట్టణంలో ఘనంగా మహిళా దినోత్సవం

**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శనివారం రోజు నెహ్రూ యువ కేంద్రం యాదాద్రి భువనగిరి వారి సౌజన్యంతో స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో జరిగిన జాతీయ మహిళా దినోత్సవం స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ఆలేరు నందు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటమ్మ సభకు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అన్నయ్య మాట్లాడుతూ మహిళల గురించి విద్యార్థిని విద్యార్థుల గురించి విపులంగా వివరించారు.మరియు ఈ కార్యక్రమంలో శ్రీ పూల నాగయ్య ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ క్లబ్ యొక్క క్రీడా సాంస్కృతిక సామాజిక కార్యక్రమాల నిర్వహణ వివరాలు తెలిపారు. మరియు ఇట్టి కార్యక్రమంలో జనగామ ఉపేందర్ రెడ్డి, తెలంగాణ భాష అభివృద్ధి బాద్యులు చింత కింది కృష్ణ , రిటేడ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు, కాంగ్రెస్ నాయకులు ఎజాజ్, ఉపాధ్యాయులు గంగాధరి శ్రావణ్, ఫ్రెండ్స్ క్లబ్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్, సభ్యులు యాట సందీప్, కళాశాల మహిళా ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు చైతన్య గీతాలు పాడుతూ నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం విద్యార్థులకు ట్రై బ్యాచులు అందజేశారు.

# ఎండిన పంట పోలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి




**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి తాజామాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ ఇంచార్జి పైళ్ల శేఖర్ రెడ్డి శనివారం రోజు భువనగిరి మండలంలోని పలు గ్రామాలలో ఎండిపోయిన పంటలను పరిశీలించినారు.అనంతరం వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రజలు మరలా కేసీఆర్ కావాలని అంటున్నారు అని, అందరినీ ఆదుకునే దేవుడు అని అంటున్నారు అని తెలిపారు. మరలా బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తది ఈ కష్టాలు అన్ని తీరుతాయని అన్నారు. వీరితోపాటు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి,జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ డైరీ,క్యాలెండర్ను ఆవిష్కరించిన టీజేయూ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ రూపొందించిన 2025 డైరీ క్యాలెండర్ ను యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం రోజున తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టి ఉపాధ్యాయ సంఘంలకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం,రాష్ట్ర ప్రధాన సలహాదారులు బండారు రవి వర్ధన్,రాష్ట్ర కార్యదర్శి గూడెపు పరుశ రాములు, యాదాద్రి జిల్లా అధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భజరంగ్ యూత్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శనివారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని భజరంగ్ యూత్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా డాక్టర్ సౌజన్యని సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా డాక్టర్ సౌజన్య మాట్లాడుతూఎక్కడైతె స్త్రీలు పూజింపబడుతారో అక్కడ సమాజం గొప్పగా అభివృద్ధి చెందుతుంది.మహిళలను గౌరవించడం అంటే మన తల్లులను మనం సన్మానించుకోవడమే అని అన్నారు.

## ఆత్మకూరు(ఎం)నుండి భారీగా తరలిన మహిళలు






సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం నుండి శనివారం రోజున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఇందిరా మహిళాశక్తి-2025 సంబంధించి నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనటానికి మండలం నుండి మహిళలు భారీగా తరలివెళ్లారు. తరలివెళ్ళినవారిలో ఆయాగ్రామాల మహిళ సమైక్య అధ్యక్షురాల్లు, వీబీకేలు,మహిళ సంఘాల సభ్యులు, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ భవన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### పాల్గొన్న ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హైదరాబాద్ తెలంగాణ భవన్లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుంట్ల కవిత హాజరైనారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సునీత లక్ష్మారెడ్డి,పద్మదేవేందర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన బిఆర్ఎస్ మహిళా నాయకురాలులు పాల్గొన్నారు.

## నాటిస్ఫూర్తితో నేడు మహిళలపై జరుగుతున్న దాడులు హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా సమానత్వ సాధనకై పోరాడుదాం





### -మహిళా కూలీల రాష్ట్ర కో- కన్వీనర్ కూకుట్ల చొక్కాకుమారి పిలుపు

**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** పని గంటల తగ్గింపుకోసం, సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది యువతులు, మహిళలు విరోచితంగా పోరాడి కాల్చివేతకు గురై వీరనారీమణుల బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు , హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని మహిళా కూలీల రాష్ట్ర కో- కన్వీనర్ కూకుట్ల చొక్కాకుమారి పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో "అంతర్జాతీయ మహిళా దినోత్సవం " సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని ప్రదేశంలో సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొక్కాకుమారి పాల్గొని మాట్లాడుతూ ఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని ఈరోజు అంత అంతర్జాతీయంగా మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమైన రోజుగా నిలిచిందని అన్నారు. ఆకలి కడుపులతో చావడం కన్నా పోరాడుతూ చావడం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన వీరనారీమణులు ఆనాటి అమరులు అని అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు స్త్రీ జాతికి సహాయం చేసింది మార్చి 8 అని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే దేశంలో బాల్య వివాహాల నిషేధ చట్టం, ప్రత్యేక వివాహ చట్టం , వరకట్నం నిషేధ చట్టం , సమాన పనికి సమాన వేతనం చట్టం , కుటుంబ కోర్టు చట్టం, మహిళలను అసభ్యంగా చిత్రించటాన్ని నిరోధించే చట్టం, ఆస్తి హక్కులో సమాన హక్కు చట్టం, భ్రూణ హత్యల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం, నిర్భయ చట్టం లాంటి అనేక చట్టాలు వచ్చాయని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతూ రాణిస్తూ అందరికీ ఆదర్శవంతంగా ఉంటున్నారని చొక్కాకుమారి తెలియజేశారు. కానీ భారతదేశంలో వినిమయ సంస్కృతి పెరిగిన తర్వాత నూతన ఆర్థిక విధానాలు వచ్చిన ఫలితంగా మహిళలపై రోజురోజుకు దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని స్త్రీని దేవతతో సమానంగా పూజించే భారతావనిలో మహిళలపై వేధింపులు నిత్య కృత్య మయ్యాయనీ ఆవేదన వెలిబుచ్చారు. నిర్భయ లాంటి చట్టాలు ఉన్నా మహిళలపైనా దాడులు మాత్రం ఆగడం లేదని అన్నారు. ఆనాడు మనువాదం స్త్రీల యొక్క హక్కులను ఏ విధంగా హరించాలని చెప్పిన విధంగానే ఈనాటి మనువాదులు ఆ విధంగానే స్త్రీలను కించపరుస్తున్నారని విమర్శించారు. ప్రతిరోజు స్త్రీలు కుటుంబ హింస, లైంగిక హింస, రాజకీయ హింస, రాజ్యహింస ఎదుర్కొంటున్నారని అన్నారు. స్త్రీలను పండుగల పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తూ, పూజిస్తూ ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఎందుకు పాలకులు అరికట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. దేశంలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగాయని కేంద్రంలోని బిజెపి పాలనలో బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు చాలా పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వం కోసం, వారికి ఉన్న చట్టాల అమలు కోసం, వారి హక్కుల కోసం అందరూ ఐక్యంగా "అంతర్జాతీయ మహిళా దినోత్సవ " స్ఫూర్తితో పోరాడాలని చొక్కాకుమారి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జి. కవిత, ఆర్. వైష్ణవి , ఎం. లక్ష్మి , కే. ఎల్లమ్మ , ఏ. కమలమ్మ , కే. యశోద , ఎం. సుజాత , యం. పోచమ్మ , ఆర్. లక్ష్మి, డి. కలమ్మ, కే. లక్ష్మి, పి. గోదావరి, పి. భాగ్యమ్మ , జై. పోచమ్మ , ఏ. కావ్య , ఆర్. సంతోష , ఏ. మనమ్మ, కే. నాగమణి, జి. పద్మ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి అసాధారణమైనది





### -నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం

### -అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నీడ్స్ స్వచ్ఛంద సంస్థ(ఎన్జీవో) ఆధ్వర్యంలో హెల్త్ సూపర్ వైజర్ లకు, అంగన్ వాడి టీచర్ లకు, ఏ ఎన్ ఎం లకు, ఆశాకార్యకర్తలకు సన్మానోత్సవం


**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నీడ్స్ యన్జీవో ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులైన హెల్త్ సూపర్ వైజర్ లకు, అంగన్ వాడి సూపర్ వైజర్ లకు,అంగన్ వాడి టీచర్లకు, ఆశా కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం నిర్వహించి వారి సేవలను కొనియాడడం జరిగింది. ఈ సందర్భంగా నీడ్స్ యన్జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ స్త్రీ శక్తి అసాధారణమైనది అని అణచివేతను అదిగమిస్తూ వివక్షత ఎదుర్కొంటూ ఎంతో మంది స్త్రీ మూర్తులు ఉన్నతమైన పదవులు నిర్వహిస్తూ సమాజానికి కీలకమైన సేవలు అందిస్తున్నారు అని మాహిళా సాధికారత సాధించినప్పుడే మహిళా లోకానికి నిజమైన మహిళా దినోత్సవం అని అన్నారు. స్త్రీ తన శక్తి యుక్తులతో కుటుంబాన్ని సమాజాన్ని నడిపిస్తున్న స్త్రీ మూర్తులందరికి వందనాలు తెలియజేయడం జరుగుతుంది అన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి మహిళా లోకాన్ని గౌరవించినప్పుడు మనవమనుగడకు అర్థవంతమైన జీవనానికి పునాది ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నీడ్స్ యన్ జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ, సీ డబ్ల్యూ సీ మెంబర్ కూనగాళ్ల మల్లేశం, యన్ కే యస్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్ర స్వామి మాదిగ,పి యల్ వి మౌలానా, మహిళా ఉద్యోగులు, హెల్త్ సూపర్ వైజర్ లు సృజన,ఏ ఎన్ ఎం ధనమ్మ,అంగన్ వాడి టీచర్ లు పంతుల శోభ, యం పద్మ,మహాలక్ష్మీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కాళీ ప్రసాద్ పరామర్శలు

**తరంగాలు/సంగెం** మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలో సదిరం కర్ణాకర్ వారి సతీమణి ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడం జరిగింది వారి కుటుంబాన్ని బిజెపి పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించడం జరిగింది. తిమ్మాపురం గ్రామంలో ప్రజా జ్యోతి రిపోర్టర్ వేల్పుల అనిల్ వాళ్ళ నాన్న ఇటీవల బైక్ పైనుంచి కిందపడి కాలుకు ప్యాక్చర్ కావడం జరిగింది ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు, డి చంద్రమౌళి సిఏం,ఎండి



రహమతుల్లా, యాదగిరిరావు, నరహరి, సమ్మిరెడ్డి, ఫైండ్ల శ్యామ్, నల్ల తీగల శ్రీనివాస్, సదిరం బాబు, భూక్య వెంకన్న, కీసర వీరయ్య, రొట్టె రాంబాబు,ఓదెల శంకర్, రంగు రామస్వామి, అబ్బురబోయిన ప్రభాకర్,



బోనాల గోపాల్, గోనెల సూరయ్య,బోనాల రాజు, ఆవునూరి రాజు,సదిరం దయాకర్, నలవాస రాంబాబు, తీరాల ప్రభాకర్, మాజోజ్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

-లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

-లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్

-మహిళలు పాచి పని స్థాయి నుండి (పీఎం) ప్రై మినిస్టర్ దాకా ఎదగాలి





**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్,జివిఎస్ జిల్లా నాయకులు ఆరున్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మహిళా దినోత్సవాన్ని ఉద్దేశించి విద్యార్థులకు అవగాహన కల్పించారు, మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మరియు అందులోని సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. మరియు మహానుభావుల ఫోటోలు బహుకరించడం జరిగింది. ప్రతి స్త్రీ అద్భుతమైన శక్తిని కలిగి ఉంటుంది. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంగా తలెత్తుకునేలా బతకాలంటే కేవలం విద్య వల్లనే సాధ్యమవుతుంది. చదువుకుంటేనే దేన్నైనా సాధించవచ్చు. చరిత్రలో ఎంతోమంది వీరనారులు ఈ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటంలోను, ఈ దేశ నిర్మాణంలోను పాల్గొన్నారు అని కోనియాడారు.

# ఆలేరు పట్టణంలో ఘనంగా మహిళా దినోత్సవం

**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శనివారం రోజు నెహ్రూ యువ కేంద్రం యాదాద్రి భువనగిరి వారి సౌజన్యంతో స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో జరిగిన జాతీయ మహిళా దినోత్సవం స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ఆలేరు నందు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటమ్మ సభకు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అన్నయ్య మాట్లాడుతూ మహిళల గురించి విద్యార్థిని విద్యార్థుల గురించి విపులంగా వివరించారు.మరియు ఈ కార్యక్రమంలో శ్రీ పూల నాగయ్య ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ క్లబ్ యొక్క క్రీడా సాంస్కృతిక సామాజిక కార్యక్రమాల నిర్వహణ వివరాలు తెలిపారు. మరియు ఇట్టి కార్యక్రమంలో జనగామ ఉపేందర్ రెడ్డి, తెలంగాణ భాష అభివృద్ధి బాద్యులు చింత కింది కృష్ణ , రిటేడ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు, కాంగ్రెస్ నాయకులు ఎజాజ్, ఉపాధ్యాయులు గంగాధరి శ్రావణ్, ఫ్రెండ్స్ క్లబ్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్, సభ్యులు యాట సందీప్, కళాశాల మహిళా ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు చైతన్య గీతాలు పాడుతూ నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం విద్యార్థులకు టై బ్యాచులు అందజేశారు.

# స్త్రీలే సృష్టికి మూలం

-మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్

-ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మార్చి 8(తరంగాలు):** స్త్రీలే సృష్టికి మూలమని స్త్రీలు లేనిదే మానవజాతికి మనుగడ లేదని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 12వ వార్డులోని సుభాష్ చంద్రబోస్ నగర లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో శనివారం మహిళా దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ సహనానికి త్యాగానికి మారుపేరు మహిళా అని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న వారికి దక్కాల్సి గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళల గౌరవ మర్యాదలు వాళ్ళ చేతుల్లోనే ఉందని ప్రతి తల్లి తన పిల్లలకు చిన్నప్పటి నుండే స్త్రీలను గౌరవించడం నేర్పాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమాజంలో స్త్రీల స్థాయి వారిని ఎలా గౌరవంగా చూడాలో తెలియజేస్తూ చేసిన ప్రసంగాలు నృత్య గాన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా నీలా నుస్రత్ సరస్వతీ విజయం లక్ష్మీ రూపారాణి జేఫీషా లతీఫా అనితా ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోన్స్ హై స్కూల్లో మహిళా దినోత్సవం





**కేసముద్రం, మార్చి 08, (తరంగాలు)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని సెయింట్ జాన్స్ హై స్కూల్లో మహిళా దినోత్సవం ను పాఠశాల కరస్పాండెంట్ శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి చుకోవడం జరిగింది. మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ మహిళలు సమాజంలో సగం అని, మనలో సగం అని వారికి సరియైన అవకాశాలు కల్పిస్తే విద్యా, వైద్య,సామాజిక ,ఆర్థిక రాజకీయ,ఇత్యాది అనేక రంగాలలో ప్రపంచ ను ఏలే శక్తి వుందని, ఇప్పటికే కొంత మంది నిరూపించారని అన్నారు. కానీ నేటికీ కుటుంబములలో వివక్ష, కట్టు బానిసత్వం, మహిళను చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ శ్రావణ్ కుమార్ రెడ్డి, ఫాదర్, వినయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టీ జె యు ఆధ్వర్యంలో మహిళా జర్నలిస్టులకు ఘన సన్మానం



**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా టీజేయు మహిళ విభాగం అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళా రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా. జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న మరియు జిల్లా కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు సుధగాని నవీన్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్ కు చేరిన పదవతరగతి వార్షిక పరీక్షల ప్రశ్నపత్రంలు.



**చెన్నారావుపేట మార్చి 8 (తరంగాలు)** శనివారం చెన్నారావుపేట మండల కేంద్రం లోనిపోలీసుస్టేషన్ కు పదవ తరగతి వార్షిక పరీక్షల ప్రశ్నపత్రంలుసెట్2చేరుకున్నాయి. స్టేషన్ హౌస్ ఆఫీసర్ మరియు పోలీసు సిబ్బంది ఆధ్వర్యం లో గట్టి బందోబస్తు మధ్య స్టేషన్ లో భద్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమం లోఎస్. హెచ్. ఓ. రాజేష్ రెడ్డి,ఏ. ఎస్. ఐ. లక్ష్మణమూర్తి ,హెడ్ కానిస్టేబుల్ఎల్లయ్య,వెంకటరామం మరియురూట్ఆఫీసర్లు కొర్ర సారయ్య. శ్రీరామోజుమోహనరావు, చీఫ్ కస్తొడియన్ పాపమ్మా,వెంకటారామం, డిపార్టుమెంటు ఆఫీసర్లు వెంకట్ రామ్ నర్సయ్య,రామచందర్ , ఏస్కర్ట్ సిబ్బంది సర్వర్ అలీ మరియు ఆఫీసు సబార్డినేట్ గుళ్లపెల్లి రాజశేఖర్, సీఆర్పి సంపత్ తదితరులు పాల్గొన్నారు

# స్నేహితుని కుటుంబానికి చేయూత



**కేసముద్రం,మార్చి 08, (తరంగాలు)** కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కంది సుమన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తనతోపాటు చదువుకున్నటు వంటి తన స్నేహితులు స్నేహితురాల్లు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ స్నేహబా వంతో కూడుకు నటువంటి ఈ సందర్భాన్ని ఇంటర్మీడియట్ 2002- 2004 బ్యాచ్ స్నేహితులు శోక సముద్రంలో మునిగి సుమన్ కుటుంబానికి వారి భార్య రాధిక , పిల్లలు నైతిక ప్రస్తావని, శతర్ వేణి ఇద్దరు ఆడపిల్లకు మేము అండగా ఉంటామని ముందుకు వచ్చినటువంటి స్నేహభావం గా సమాజంలో గుర్తుగా ఉండాలని మాత్రమే కోరుకున్నామని వారు తెలిపారు. ఇంటర్మీడియట్ చదివినటువంటి స్నేహితులు స్నేహితురాళ్ళు సుమన్ కుటుంబానికి మేము 55 వేల రూపాయలను ఆర్థిక సహాయం మా స్నేహ భాగంగా మా వంతుగా బాధ్యతగా అండగా నిలవడం మాకెంతో ఆదర్శప్రాయంగా ఉందని వారు అన్నారు. ఆడపిల్లలు కావడం ఈరోజు మహిళా దినోత్సవం కావడం రోజుగా భావించినటువంటి సందర్భంగా తను ఈ లోకంలో లేకున్నా మేమంటూ ఆదరించుకున్నామని వారు మనసుల్లో ఆవేదన వ్యక్తం చేసుకున్నారు.

# శ్రీ గౌతమీ స్కూల్ లో అంతర్జాతీయ మహిళాదినోత్సవం వేడుకలు



**ఆలేరు ఆర్సీ, మార్చి 08(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ గౌతమి స్కూల్ పాఠశాల కరెస్పాండెంట్ మిర్యాల దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సరి నుండి 5వ తరగతి విద్యార్థుల మాత్రులకు మరియు ఉపాధ్యాయినిలకు సన్మానము చేయడం జరిగింది. సుమారుగా 650 మహిళ మూర్తులను ఘనంగా సన్మానించారు. ఈ సందగర్భంగా పాఠశాల కరెస్పాండంట్ మిర్యాల దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ మహిళా ఒక అమ్మగా, ఒక అమ్మగా జన్మణిస్తుంది. భార్యగా బాధ్యతలను మోస్తూంది,ఓ అక్కగా కష్టాల్లో తోడు నిలుస్తుంది. చెల్లిగా స్నేహాన్ని చిలిపి అల్లర్లను పరిచయం చేస్తుంది. కూతురిగా ప్రేమను పంచుతుంది. ఇలా ఎన్నో రకాలుగా మహిళలు ఎదో ఒక చోట తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తూనే ఉన్నారు. పుట్టినప్పటినుండి ప్రాణం పోయేవరకు తానంటేనే సేవ అనేలా ప్రతి ఒక్క విషయంలో పురుషులకు తోడు నిలుస్తుంది. రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకొని పురుష శక్తికి తామేమీ తీసిపోమని చాటి చెబుతోంది స్త్రీ శక్తి. భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చరిత్రలో రాజ్యాలను పాలించిన రాణి రుద్రమ దేవి మన దేశం నుండి అంతరిక్షంలోకి వెళ్లిన మొట్టమొదటి మహిళ కల్పన చావ్లా ఇలా ఎందరో మహిళలు భారత దేశానికి స్పూర్తి దాయకంగా నిలిచారు. అన్ని మారుతున్నాయి మహిళల పట్ల మన ఆలోచన ధోరణి తప్ప. అవును యాత్ర నార్యస్తూ పూజ్యంతే రమంతే తత్ర దేవత అని ఆర్యోక్తి ఎక్కడ స్త్రీ లు పూజింప బడుతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. కానీ దేవతలా కొలువాల్సిన స్త్రీ మూర్తిపై అఘాయుత్యాలు ఇంకా కొనసాగుతున్నాయి. మహిళల స్థితి గతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వేరోస్ వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిలపాక వినయ్ స్వేరో



**చెన్నారావుపేట మార్చి 8 (తరంగాలు)** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిలపాక వినయ్ స్వేరోస్ వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నియామకం అయినట్లు స్వేరోస్ కన్వీనర్ చెతల్లా సదానందం, కో-కన్వీనర్ పుల్లా కిషన్, రాష్ట్ర ఈ.సి. మెంబర్ మారపెల్లి మనోజ్ తెలిపారు. శుక్రవారం వరంగల్ జిల్లా స్వేరోస్ నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ నిర్మాణంలో స్వేరోస్ నాయకులు ఒంటరి చక్రి మరియు మామిడాల ప్రవీణ్ పాల్గొన్నారు. అక్షరం... ఆరోగ్యం. ఆర్థికం. ఆత్మగౌరవం...అనే నాలుగు బలమైన అంశాలను ఎంచుకొని సమాజంలో జరుగుతున్న రుక్మతులపై బడుగు బలహీన వర్గాల, పీడిత జాతి ప్రజల కొరకై పుట్టిన సంస్థ స్వేరోస్ ఇంటర్నేషనల్ నెట్వర్క్. స్వేరస్ వరంగల్ జిల్లా నూతన ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన చిలపాక వినయ్ మాట్లాడుతూ: విద్యార్థి దశలోనే సమాజంలో జరుగుతున్న అక్రమలపై అవగాహన కలిగి ఉండడం మరియు ప్రజా సమస్యలపై గొంతు విప్పి మాట్లాడడం నవ సమాజ శ్రేయస్సు కోసమై నూతన నాయకులు తయారు చేయడమే ఈ యొక్క స్వేరోస్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అలాగే ఈ అవకాశాన్ని అందించిన స్వేరోస్ ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# సిపిఐ సీనియర్ నాయకులు కూతురు భద్రారెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**పంజాల రమేష్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు**



**చెన్నారావుపేట మార్చి 8 ( తరంగాలు)**
చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఐ సీనియర్ నాయకులు కూతురు భద్రారెడ్డి రెడ్డి గారు అనేక సంవత్సరాలు చెన్నారావుపేట మండల పార్టీ కార్యదర్శిగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల బలోపేతం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం నిబద్ధత కలిగిన నాయకునిగా పనిచేస్తూ ప్రజలకు అండదండగా ఉంటూ పార్టీని బలోపేతం చేసినటువంటి వారిలో ఒకరు భద్రారెడ్డి గారు వారు మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు వారి మృతదేహంపై పంజాల రమేష్ పత్తి అనంతరెడ్డి గోవర్ధన్ మియాపురం గోవర్ధన్ ఎర్ర జెండా కప్పి ఘనమైన నివాళులు అర్పించారు అని వారు నమ్మిన సిద్ధాంతాన్ని భావితరాలకు అందే విధంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఆయన సేవలను ప్రజల్లోకి తీసుకుపోయి గ్రామాలలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని చెప్పి నారు దోపిడీ పీడనలేని సమసమాజ వ్యవస్థ స్థాపన కోసం భద్ర రెడ్డి ఏ సిద్ధాంతం కోసమైతే పనిచేశారు ఆ సిద్ధాంతాన్ని సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ చెన్నారావుపేట మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి సిపిఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్ సిపిఐ పార్టీ నాయకులు గుగులోతు నరసింహ వల్లభ సారయ్య ముదురు కట్టయ్య జన్ను సమ్మయ్య వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు ఇగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే దొంతి చొరవతో పల్లె దావాఖాన కి విద్యుత్ సౌకర్యం.





**చెన్నారావుపేట మార్చి 8 (తరంగాలు)**
చెన్నారవుపేట మండలం కోనాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయబడిన పల్లె దావాఖాన కి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని కేవలం ఒక రోజు వ్యవధిలోనే విద్యుత్ సరఫరా చేయడానికి విద్యుత్తు స్థంబాలు వైర్ లైన్ పనులు ప్రారంబించి విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే దొంతి మధవరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..ఈ రోజు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో పల్లె దావాఖానకి చేరుకొని పనులను పర్యవేక్షించారు..ఒక రోజు వ్యవధిలోనే విద్యుత్తు పనులను వేగవంతం చేసి పూర్తి చేసినందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు మాజీ ఉప సర్పంచ్ మండల నర్సింహరావులు మాజీ వార్డు సభ్యులు లింగమూర్తి చారి పురం మల్లయ్య గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కీసరి రమేష్ సారంగం పుణ్ణం నర్సయ్య అనిల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# నిరుపేద కుటుంబానికి అండగా గ్రామస్తులు




**తరంగాలు/సంగెం**
సంగెం ఇటీవల అనారోగ్యంతో సంగెం గ్రామానికి చెందిన గుండేటి భాస్కర్ ఆకస్మికంగా మరణించడంతో ఆ కుటుంబానికి అండగా ఉండాలని స్థానిక దాతల సహాయంతో 1 క్వింటా సన్నబియ్యాన్ని సేకరించి గ్రామంలో దాతల సహకారంతో ఆ నిరుపేద కుటుంబానికి అందించారు... అందులో భాగంగా ఆ కుటుంబానికి నేనున్నానంటూ ముందుకు వచ్చి మృతుడి మూడోరోజు భోజనం ఖర్చు నిమిత్తం మొత్తం ఖర్చు మునుకుంట్ల రవి 15,000/రూపాలు సహాయం అందించారు.
ఈ కార్యక్రమంలో దాతలు పులి రాజశేఖర్, మునుకుంట్ల రవి, వల్లంపట్ల సంపత్ కుమార్,బిట్లసత్యనారాయణ, రొట్టెయ్యాకయ్య ,కావటి సాంబయ్య, మరియు గుండేటి చిన్ని, గుండేటి రాజ్ కుమార్, ఎండి జబ్బర్ పాష, గుండేటి మధుకర్, మునుకుంట్ల రంజిత్, గుండేటి కృష్ణ, గుండేటి బంటి, తదితరులు పాల్గొన్నారు

# పురుషులకు దీటుగా మహిళలు రాణించడం అభినందనీయం



**-శ్రీ రాగా స్కూల్ కరస్పాండెంట్ వరప్రసాద్**
**-శ్రీ రాగాలో ఘనంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మార్చి 8 (తరంగాలు):**
పురుషులకు దీటుగా మహిళలు రాణించడం అభినందనీయమని శ్రీ రాగా స్కూల్ కరస్పాండెంట్ వరప్రసాద్ అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తీలో ఉన్న శ్రీ రాగా స్కూల్ లో శనివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్ హాజరై మహిళా ఉపాధ్యాయులకు శుభా కాంక్షలు తెలిపారు. మహిళలు అన్నిరంగాల్లో ఉద్యోగాలు చేస్తూ కుటుంబ పోషణలో పురుషులతో పాటు సమానంగా సంపాదిస్తూ తమ కుటుంబాలను కాపాడుకుంటూ సమాజంలో చాలా శక్తివంతంగా నిలుస్తున్నారన్నారు. ముందుగా స్కూల్ డైరెక్టర్ మల్లారపు కవితని శాలువాతో జ్ఞాపి కలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కవిత మహిళ అయినప్పటికీ తమ పాఠశాలను పిల్లలను తోటి ఉపాధ్యాయులను గౌరవిస్తూ సేవాభావంతో వుంటూ ఎన్ని ఒడిదుడుకులు వస్తున్నా వాటిని ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ముందుకు వెళ్తూ సమాజంలో ఓ ఉదాహరణగా నిలుస్తుందన్నారు. అనంతరం యాజమాన్యం వారిరువురూ మిగతా ఉపాధ్యాయురాళ్లను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. అంతేకాక మహిళా ఆయమ్మలను కూడా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రాంసింగ్, సర్వేశ్వరరావు, అనుష, జ్యోతి, ధనలక్ష్మి, హైందవీ, హారిక, శోభ రాణి, కౌసర్, గాయత్రి,రేష్మ, నౌషిన్ తదితరులు పాల్గొన్నారు.'

# 16న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి



**జఫర్గడ్ ప్రతినిధి మార్చ్ 8 (తరంగాలు):**
ఈ నెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో జరిగే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయడంకోసం స్థానిక శాసన సభ్యులు మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆదేశానుసారం జఫర్గడ్ మండలం లోని తమ్మడపల్లి ఐగ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్యఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాల్లో పార్టీ గ్రామంలో యువజన, మహిళా, సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్య నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య,మార్కెట్ కమిటీ మాజి చైర్మెన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మరెడ్డీ,మాజీ ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, మాజీ జడ్పీటీసీ జిల్లా నాయకులు బానోత్ రాజేష్ నాయక్,సింగారపు అశోక్, స్థానిక మాజీ సర్పంచ్ అనిత సుధాకర్ బాబు, మాజీ ఎంపీటీసీ దేవేందర్ నాయక్,గ్రామశాఖ అధ్యక్షులు బుల్లే పరుశరాములు, తదితరులు పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఒక్కో బూత్ కు 150మందికి తగ్గకుండా బహిరంగ సభకు వచ్చేలా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఎంజీఎం ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించి,మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి






**చెన్నారావుపేట మార్చి 8 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో గురువారం ప్రమాదవశాత్తు చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండాకు చెందిన కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తాపడి ఒకరు మృతిచెందాగా ఇద్దరి పరిస్థితి విషమం,పలువురికి గాయాలు జరిగాయి.సంఘటన జరిగిన రోజు హైదరాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఫోన్లో డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.నేడు ఎంజీఎం ఆస్పత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి మరింత మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు.ఎమ్మెల్యే వెంట ఆర్. యం. ఓ. అంబి శ్రీనివాస్, కె.యం. సి .ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రమోద్ కుమార్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.
అనంతరం చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లిలో ప్రమాదవశాత్తూ తాటి చెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంద నరేందర్ ను లలిత హాస్పిటల్ లో పరామర్శించారు.

# సమాజ నిర్మాణంలో మహిళ పాత్ర అపారమైనది

**-కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో సత్తా చాటుతున్న మహిళలు**
**-మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది**
**-మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి**





**కేసముద్రం,మార్చి 08, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మహిళలను శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల సందర్భంగా ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం,పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు,కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారన్నారు.అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని,వారి స్థానాన్ని సమీక్షించాలి అన్నారు.లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో అవలోకనం చేసుకోవాలి అని అన్నారు.మహిళ తన కాళ్ళ మీద తను నిలబడాలి,రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో విప్లవాత్మక శక్తిగా ఎదగాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "మార్చి 8"ఉత్సవం కాదు మహిళా పోరాట ఘట్టం.

**114వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం.**
**ప్రగతి శీల మహిళా సంఘం .**






**పాలేరు ఆర్సీ 08మార్చి(తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంలో. కూసుమంచి మండలం జుర్ఖులరావుపేట గ్రామంలో 114వ, అంతర్జాతీయ మహిళా పోరాట దినం.మండల కమిటీ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. పి ఓ డబ్ల్యు ఖమ్మం జిల్లా నాయకురాలు కే.కల్పన అద్యక్షతన జరిగిన సభలో పి ఓ డబ్ల్యు ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు పరకాల లక్ష్మి మాట్లాడుతూ దేశంలో, రాష్టం లో పాలక ప్రభుత్వాలు మహిళల్లో పట్ల ఎన్నిచట్టాలు చేసినా నీటిమీది రాతలుగా మిగిలిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో బిజెపి కనుసన్నల్లో నడుస్తున్న హిందూ మతోన్మాదం చిన్న పిల్లల నుండి వయోవృద్ధులు వరకు హత్యలు, అత్యాచారాలు మానబంగాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు .మహిళలు సంఘటితంగా ఉద్యమించి మహీళా హక్కులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు. ఈర్యాక్రంలో జిల్లా నాయకురాలు బజ్జూరి కళావతి,చేరుకుపల్లిరేవతి,దాట్ల శ్రీలత,దాట్ల లక్ష్మి,పడిశాలమణెమ్మ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కూసుమంచి సబ్ డివిజన్ కార్యదర్శి ఐ.వెంకన్న, పార్టీ గ్రామ కార్యదర్శి పోకల వెంకన్న, దాట్ల నాగేశ్వరరావు, పడిశాల గిరి, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి సభను జయప్రదం చేయాలి

**కేసముద్రం, మార్చి 08, (తరంగాలు)**

సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి,అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ( రవన్న) 9 వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కేసముద్రం మండల కేంద్రంలో అగ్రికల్చర్ వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు పిన్నోజు చంద్రమౌళి అన్నారు.కేసముద్రంలో జరిగిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో సి పి ఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు అన్నారపు హన్మంతు,కొట్టం అంజయ్యలు మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న భారతదేశంలో ను విప్లవాల ప్రభంజనం వీచిన కాలం లో దేశంలో నక్సల్బరీ రైతాంగ సాయుధ పోరాటం ప్రత్యామ్నాయ పోరాట పంథా ను నిర్మాణాన్ని ఎజెండా గా మన ముందుకు తీసుకువెళ్లాడం లో చాల కీలక భూమిక పోషించి ఉప్పెన లా ఎగిసే పోరాటాల్లో విద్యార్థులను,యువకులకు అగ్ర భాగాన నిలిపారన్నారు.కామ్రేడ్ రవన్న చారుమజుందార్ రాజకీయాలతో ప్రభావితమై తన డిగ్రీ మూడవ సంవత్సరం చదువుని వదిలేసి అజ్ఞాత జీవితం చేపట్టాడన్నారు.కామ్రేడ్ రవన్న అప్పటి నుండి 2016 మార్చి 9 న తను తుది శ్వాస వదిలే వరకు ప్రతిఘటన పోరాటం వారిదిగా నిలిచి 47 సంవత్సరాలు కఠిన రహస్య జీవితాన్ని కొనసాగించాడని వారు అన్నారు.భారత విప్లవోద్యమం లో అనేక మంది విప్లవ వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణ ప్రాయం గా అర్పించారని అలాంటి వారి గొప్ప ఆశయాలను సాధించే వరకు మనమంతా అవిరామరంగా పోరాడాలని వారి స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలి అన్నారు.మార్చి 11 న ఖమ్మం పట్టణంలో జరిగే కామ్రేడ్ రవన్న 9వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని,ఈ సభకు ముఖ్య వక్తలు గా న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర నాయకులు పి. ప్రసాద్, గౌని, ఐల్లయ్య, ఆవునూరి. మధు, యం. శ్రీనివాస్, ఝాన్సీ, వి. కోటేశ్వరరావు, బండారి. ఐల్లయ్య, నాగన్న, తదితరులు ప్రసంగిస్తారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ మండల్ నాయకులు బెజ్జంకి బ్రహ్మచారి,ఐఎఫ్టియు కాసు సారంగం, ఆంగోత్ బద్రు, భానోత్ నాగుతదితరులు పాల్గొన్నారు.



# అత్యాధునిక సాంకేతికతతో వోల్వో సిఈఎక్స్ కవేటర్ ప్రారంభం

**తరంగాలు హైదరాబాద్**

జీడిమెట్ల పారిశ్రామిక వాడ దూలపల్లి కాలుష్య రహితంగా భవన నిర్మాణాలు కూల్చివేసే యంత్రం వోల్వో సిఈ ఈసి380డిఎల్ హై రీచ్ ఎక్స్ కవేటర్ తో దూలపల్లిలో అగ్నిప్రమాదానికి గురైన భవనం కూల్చివేత యునైటెడ్ సా సర్వీసెస్ కు వోల్వో హై రీచ్ ఎక్స్ కవేటర్ అందజేత ముఖ్య అతిథిగా పాల్గొన్న వోల్వో సిఈ ఎండి డిమిట్రోవ్ కృష్ణన్ శిథిలావస్థలో ఉన్న భవన నిర్మాణాలను ఎలాంటి దుమ్ము దూళి లేకుండా కాలుష్య రహితంగా కూల్చివేసేందుకు అత్యాధునిక టెక్నాలజీతో వోల్వో కంస్ట్రక్షన్ ఎక్విప్మెంట్ (వోల్వో సిఈ) రూపొందించిన హై రీచ్ డెమోలిషన్ ఎక్స్కవేటర్ ఈసిటిబిఓడిఎల్ యుహెచ్ఆర్ ను హైదరాబాద్ లోని జీడిమెట్లలో యునైటెడ్ సా సర్వీసెస్ (యుఎస్ఎస్)కి అందజేయడం అభినందనీయమని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డిమిట్రోవ్ కృష్ణన్ తెలిపారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని దూలపల్లిలో రెండు నెలల క్రితం అగ్ని ప్రమాదానికి గురైన భవనాన్ని వోల్వో సిఈ ప్రతినిధులు అత్యంత అధునాతనమైన హై-రీచ్ యంత్రంతో కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో వోల్వో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఇండియా, సౌత్ అండ్ వెస్ట్ మార్కెట్ ఏరియా హెడ్ సాను జార్జ్, యునైటెడ్ సా సర్వీసెస్ ప్రతినిధి ఎస్ఎన్ వినోద్ కుమార్, ఇండియన్ డెమోలిషన్ అసోసియేషన్ (ఐడిఎ) వ్యవస్థాపక చైర్మన్



మోహన్ రామనాథన్, ప్రముఖ కన్సల్టెంట్ జాకీ అహ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వోల్వో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ (సిఈ) ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ డిమిట్రోవ్ కృష్ణన్ మాట్లాడుతూ..ఈసి380డిఐ యుహెచ్ఆర్ హై రీచ్ డెమోలిషన్ ఎక్స్ కవేటర్ తో కూల్చివేతల పరిశ్రమలో భద్రత, సామర్థ్యం కోసం కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందన్నారు. గత ఏడాది చెన్నైలో విజయవంతంగా నిర్వహించిన తర్వాత తాజా హై రీచ్ డెమోలిషన్ మెషీన్ ను హైదరాబాద్ కు పరిచయం చేయడం పట్ల మేము గర్విస్తున్నామని తెలిపారు. ఇది మెరుగైన నియంత్రణ, పర్యావరణంపై తక్కువ ప్రభావాన్ని సవాళ్లతో కూడిన కూల్చివేతల ప్రాజెక్టులలో ఎక్కువ కచ్చితత్వాన్ని అందిస్తుందన్నారు. ప్రతి అడుగులోనూ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూనే, ఆధునిక కూల్చివేత పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి వ్యాపారాలను శక్తివంతం చేసే పరిష్కారాలను అందించేందుకు వోల్వో సిఈ అంకితభావంతో ఉంది అని వివరించారు.అనంతరం ఇండియన్ డెమోలిషన్ అసోసియేషన్ (ఐడిఎ) వ్యవస్థాపక చైర్మన్ మోహన్ రామనాథన్ మాట్లాడుతూ.. హై రీచ్ డెమోలిషన్ ఎక్స్ కవేటర్లను స్వీకరించడం మా పరిశ్రమకు ఒక ముఖ్యమైన ముందడుగని తెలిపారు. ఇండియన్ డెమోలిషన్ అసోసియేషన్లో భాగంగా, పరిశ్రమలో భద్రత, స్థిరత్వం అత్యున్నత ప్రమాణాల అనువర్తనాన్ని ప్రోత్సహించేందుకు నేను కట్టుబడి ఉన్నాను అన్నారు. వోల్వో ఈసి380డిఎల్ యుహెచ్ఆర్ అధిక సామర్థ్యం, భద్రతను, ముఖ్యంగా కచ్చితత్వం కీలకమైన పట్టణ వాతావరణాలలో నిర్ధారిస్తుందన్నారు. సురక్షితమైన, మరింత స్థిరమైన భవిష్యత్తు కోసం అటువంటి వినూత్న యంత్రాలను స్వీకరించడం చాలా అవసరం అని వివరించారు.యునైటెడ్ సా సర్వీసెస్ ప్రతినిధి ఎస్ఎన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఈ తాజా ప్రాజెక్ట్ కోసం హై-రీచ్ డెమోలిషన్ ఎక్స్ కవేటర్ వినియోగించేందుకు వోల్వో సిఈతో భాగస్వామ్యం చేసుకున్నందుకు మేము సంతోషిస్తున్నామని తెలిపారు. ఈ యంత్రం అధునాతన సాంకేతికత, భద్రతా లక్షణాలు పరిసర పర్యావరణంపై తక్కువ ప్రభావంతో సంక్లిష్ట కూల్చివేతలను అమలు చేసేందుకు తోడ్పడుతాయని, భారతదేశంలో నియంత్రిత కూల్చివేతలకు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు.

# నీ కష్టంలో మేముంటాం

**-టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

**-జర్నలిస్ట్ తిరుపతిరావుకు టీజేఎఫ్ భరోసా**

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 8(తరంగాలు) ఖమ్మం :**

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న టీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యుడు పేరబోయిన తిరుపతిరావును జిల్లా యూనియన్ ప్రతినిధులు శనివారం పరామర్శించారు.తిరుపతిరావు బాధపడకు నీ కష్టంలో మేముంటామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ,చిర్రా రవి,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్,ప్రశాంత్ రెడ్డి,టీఎస్ చక్రవర్తి, యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావుతో పాటు జిల్లా యూనియన్ నాయకులు అడపాల నాగేందర్,ఉదయ్, మందుల ఉపేందర్ భరోసా ఇచ్చారు.తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఆపరేషన్ విధానము,అయ్యే ఖర్చు ఇతర అంశాలపై వాకబ్ చేశారు.రెండు కిడ్నీలలోనూ రాళ్లు ఉన్నాయని ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యుల బృందం తెలియజేసింది.చికిత్స ఖర్చుతో కూడుకున్నది కావడంతో తిరుపతిరావు కష్టాలను పంచుకునేందుకు జర్నలిస్టుల బృందం ముందుకొచ్చింది.తిరుపతిరావు పూర్తిగా కోలుకునేంతవరకు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అల్లం నారాయణ సార్ దృష్టికి తీసుకెళ్లగా వైద్య ఖర్చులు భరిస్తామని పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉండాలని,అవసరమైతే రాష్ట్ర యూనియన్ కూడా తిరుపతిరావుకి అండగా ఉంటుందని ఆభయమించారు.తక్షణ సహాయంగా తిరుపతిరావు 20వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు,కొరకొప్పుల రాంబాబు,బిక్కి గోపి,శ్రీదర్ శర్మ,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్,కరీషా అశోక్,ముత్యాల కోటేశ్వరరావు,మూల జీవన్ రెడ్డి ,పానకాలరావు ,ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు ,నరేష్,నల్లమోతు శ్రీనివాస్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.



# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం



**కేసముద్రం, మార్చి 08, (తరంగాలు)**

అర్పనపల్లి గ్రామపంచాయతీ నందు తాజా మాజీ మహిళ సర్పంచ్ గందసిరి స్వరూప మరియు గ్రామస్థాయి మహిళ అధికారులు మరియు మహిళ సంఘాల అధ్యక్షులను మహిళ దినోత్సవం సందర్భంగా శాలువతో సత్కరించి స్వీట్స్ పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ,గందసిరి సోమన్న, కారోబార్ కందాల రమేష్ ,షేక్. జానీ ,షేక్ అజిత్ గ్రామపంచాయతీ సిబ్బంది మరియు డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# ఎంజీఎం పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**గణపురం మార్చి 08 తరంగాలు:**



మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయినిలకు పాఠశాల యాజమాన్యం వివిధ రకాల పాటలు, ఆటలు ,డ్యాన్స్ సంబంధిత వివిధ రకాల పోటీలు నిర్వహించడంతో ఉత్సాహంగా పాల్గొని విద్యార్థుల కేరింతలు, చప్పట్ల మధ్య అధ్యంతం ఆహ్లాదకరంగా వేడుకలు కొనసాగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలు సాధించిన విజయాలను గౌరవించడానికి, సమాజానికి వారు చేసిన సేవలను గుర్తించడానికి, జరుపుకుంటామని 2025 మహిళా దినోత్సవ సంవత్సరాన్ని 'యాక్సిలరేట్ యాక్షన్'అనే ప్రచార థీమ్ గా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన సందర్భంగా మహిళలంతా సమ్మిళిత సమాజాన్ని సృష్టించి, ఔచిత్యం ,సాధికారతను సాధించి సమాజ శ్రేయస్సును పురోగతి దిశలో సాగే విధంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొంటున్నారు.

# కాకతీయ విశ్వవిద్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం

**ముఖ్య అతిథిగా డాక్టర్ నాయిని గోదా రెడ్డి**

**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**





అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అలువాల కార్తీక్, గోవిందు శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె డాక్టర్ నాయిని గోదా రెడ్డి విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల,అధ్యాపకులు,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు మనం ఈ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు.విద్యా,వైద్య రంగాల్లో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.మీరు చదువుతున్న కాకతీయ యూనివర్సిటీని జిల్లా ఎమ్మెల్యేలం అందరం కలిసికట్టుగా యూనివర్సిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించారు.రాజకీయాలకు అతీతంగా విద్యా రంగం బలోపేతం కావాలని ఆయన పిలుపునిచ్చారు.రాణిరుద్రమ ఏలిన మన జిల్లాలో వారి పోరాట పటిమను ప్రతిబింబించేలా ఆడపిల్లలు చదువుకోవాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం,హాస్టల్ డైరెక్టర్ డా.రాజ్ కుమార్,ఈ సి మెంబర్ చిర్ర రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.గజ్జెల మల్లేష్,డా.సురాసి కృష్ణ, డా.తీగల ప్రేమ్ చందర్,సోల్తి కిరణ్ కుమార్ గౌడ్,మట్టెడ కుమార్,మహ్మద్ పాషా,యువజన కాంగ్రెస్ నాయకులు సౌరం రాహుల్ వర్ధన్,నెమలి నితిన్,లేడీస్ హాస్టల్ డైరెక్టర్లు,విద్యార్థులు సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది

# మహిళా ఉద్యోగులకు సన్మానం



**మిర్యాలగూడ ఆర్సీ,8మార్చి తరంగాలు:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా రీజనల్ ట్రైనింగ్ సెంటర్ నందు అత్యుత్తమ పనితీరు కనబర్చిన మహిళా ఉద్యోగులకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అందించి, శాలువా లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్, కే.జాని రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సమూలమైన మార్పులు ముందుగా మన కుటుంబం నుండి మొదలైనప్పుడే సాధ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి వై ఆర్ మ్ మాధవి మరియు మహిళా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజేత పీజీ కాలేజీలో మహిళా దినోత్సవ వేడుకలు





**మిర్యాలగూడ ఆర్సీ,8మార్చి, తరంగాలు:** మిర్యాలగూడ పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజేత పీజీ కాలేజీలో మహిళా దినోత్సవ వేడుకలు బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, చిత్రం ఉమా,ఎస్సీ జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా డాక్టర్ వాసంతి, డాక్టర్ దివ్య రేణుక, శ్రీదేవి లాయర్, కవిత హాస్టల్ వార్డెన్, అరుణ హెడ్మాస్టర్, పూలమ్మ, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ముజ్జ రామకృష్ణారావు, చేగొండి మురళీ యాదవ్, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్,కె సురేష్ యాదవ్, రాజ్ కుమార్, ఫయాజ్, మరియు జిల్లా బీసీ అధ్యక్షులు నాయకులు చక్ర హరి రామరాజు, సత్యనారాయణ శంకర్ ముదిరాజ్, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**వర్ధన్నపేట,08మార్చి,తరంగాలు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను వర్దన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని జన జాగృతి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మహిళలను సన్మానించారు.ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగిన జాతీయ మహిళా సమాఖ్య సమావేశానికి ఇల్లంద గ్రామం నుండి హాజరైన ఎడ్ల అరుణ,మహిళా సంఘాలలో చురుగ్గా సేవలందిస్తున్న కోదాటి రేణుక ఐకేపీ సీసీ,చీపురు దేవేంద్ర సీసీ,ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అనే పనులు నిర్వహిస్తున్న సమ్మెట రేణుక,ఆరోగ్య కార్యకర్తలైన ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు,అనునిత్యం గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులు,స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేస్తున్న మహిళలకు ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు.అదేవిధంగా గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలోని ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి, విద్యార్థులకు పెన్నులను బహుకరించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మహిళలు వారి వారి అనుభవాలను,చేస్తున్న సేవలను ఒకరికి ఒకరు గుర్తు చేసుకుంటూ భావాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో జన జాగృతి వేదిక కన్వీనర్ మోడెం కుమారస్వామి,బాధ్యులు నకెరకంటి వసంత,రాయపురపు కుమారస్వామి, నాంపల్లి యాకయ్య,జోగుల ఎల్లస్వామి,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం ఊర చెరువు రక్షించండి

**-వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు కు విజ్ఞప్తి**




**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** గోపాలపురం ఊర చెరువు పరిరక్షణ కోసం గత పది సంవత్సరాలుగా వివేక నగర్ కాలనీవాసులు పోరాటం చేస్తున్నారు.గోపాలపురం చెరువు చుట్టూ ఉన్న అనేక కాలనీలలో వందల కొలది అపార్ట్మెంట్లు నిర్మించబడి, ఇంకా నిర్మితమవుతూనే ఉన్నాయి.గోపాలపురం చెరువులో గత వర్షాలకు చెరువులోకి ఇసుక మేట వేసి చెరువు సిల్ట్ పూర్తిగా మూసుకుపోయింది అలాగే గుర్రపు డెక్క తీగ చెరువు అంతట విస్తరించి ఉన్నది చెరువు మొత్తం అపరిశుభ్రమైన వాతావరణంలో కొనసాగుతున్నది చెరువులో ఎఫ్టిఎల్ బఫర్ జోన్ అనేక అక్రమ కట్టడాలు నిర్మితమై ఉన్నాయి.ఇందుకు సంబంధించి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేయడం జరిగింది.కోర్టు ఆదేశాలతో వందలాది ఇండ్లకు మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వడం జరిగింది,అలాంటి చెరువులో అక్రమంగా పోచమ్మ గుడి నిర్మితమై ఉన్నది పోచమ్మ గుడి నిర్మితం కావడానికి ఆ ప్రాంతంలో అక్రమ కబ్జాదారులు రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న పోచమ్మ గుడి దానికి ప్రహరి గోడ నిర్మించడం మున్సిపల్ పరిపాలన శాఖ ఇచ్చిన జీవో 81కి విరుద్ధంగా దీనికి అధికారులు ఎలా అనుమతిస్తారు ప్రహరీ గోడకు అంతేకాకుండా లోకాయుక్తలో కూడా కేసు ఉన్నది చుట్టూ అనేక అపార్ట్మెంట్లు నిర్మించడం వల్ల బోరింగులు కిలోమీటర్ భూగర్భంలోకి వేసి భూగర్భ జలాలు తోడివేస్తున్నారు ఆర్వో సిస్టం ప్లాంట్లు కూడా ఏర్పడి నీళ్ల వ్యాపారం జరుగుతుంది.ప్రజాతంత్ర ఆలోచన వేదిక తమరికి గుర్రపు డెక్క తీగ తొలగించమని చెరువులో ఉన్న ఇసుకమేటను తీసివేయమని చెరువును సుందరీకరించమని మీకు విన్నవించడం జరిగింది దానిమీద స్పందించకుండా ఎఫ్టిఎల్ జోన్లో నిర్మితమై ఉన్న పోచమ్మ గుడిని రక్షించడానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశారు దయచేసి చెరువు పరిరక్షణ కోసం ఈ ప్రయత్నాన్ని విరమించుకోవాల్సిందిగా మనవి చేస్తూ,అలాగే దీనికి మీకు సలహా ఇచ్చిన వారు మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు వారి పట్ల మీరు చాలా అప్రమత్తంగా ఉండవలసిందిగా సవినయంగా మనవి చేయుచున్న 56 వ డివిజన్ గోపాలపురం చెరువు ఈ గ్రామానికి తలమానికం ఈ చెరువు లేకుంటే చుట్టూరా ఉన్న కాలనీలో బోర్లు ఎండిపోయి నీటి కరువు ఏర్పడుతుంది భవిష్యత్తు తరాలను ఆలోచించి మీ నిర్ణయాన్ని విరమించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అంటూ,సీఎం కి ఈ విషయం కోసం దరఖాస్తు చేస్తూ,తెలంగాణ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు దరఖాస్తు చేస్తా మంటున్న కాలనీ వాసులు.

# అగ్రవర్ణాలు లబ్ది పొందేందు కే మహిళ బిల్లు

**-స్త్రీలంతా సమ్మక్క సారలమ్మ, చాకలి ఐలమ్మ లు కావాలి**

**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** కేంద్రములోని బీజేపీ ప్రభుత్వం మహిళలకు 33% శాతం బిల్లు అగ్రవర్ణాలు లబ్ది పొందేందుకే తీసుకవచ్చారని,పటేళ్ల స్థానములో... పటేల్ అమ్మలు, దొరల స్థానంలో దొరసానమ్మలను చట్టసభల్లో తీసుకువచ్చేందుకు ప్రధాని మోడి సిద్ధం అయ్యారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.వడ్డేపల్లి రోడ్ కనుకదుర్గ కాలనీ లో ఓ ప్రవైట్ వేడుక మందిరములో బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యానిర్వాహక అధ్యక్షురాలు మాధం పద్మజాదేవి అధ్యక్షతన శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది.మొదట చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్త్రీ లేనిది సృష్టి లేదని.. ఏ రంగంలోనైనా స్త్రీలు ముందు వరుసలో ఉన్నారని చెప్పారు. 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటి వరకు రాష్ట్రంలో 8 మంది మాత్రమే బీసీ మహిళ ఎమ్మెల్యేలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 5% శాతం లేని అగ్రవర్ణ మహిళలు 58 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికైనట్లు చెప్పారు. మహిళా సాధికారత సాధించాలంటే మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళ సబ్ కోట పెట్టాలని,ఉద్యమానికి మహిళలంతా సమ్మక్క సారలమ్మ, రాణి రుద్రమదేవిలు,చాకలి ఐలమ్మగా తయారు కావాలని పిలుపునిచ్చారు.కులాల వారిగా సంఘటితమైనప్పుడే బీసీ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని చెప్పారు.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ మాట్లాడుతు మహిళలు ఎంచుకున్న రంగాలలో రాణించాలని సూచించారు.మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని కొనియాడారు .విద్యతోనే మహిళా సాధికారిక సాధ్యమని సృష్టించేశారు. బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణి మంజరీ మాట్లాడుతూ మహిళలంతా సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకునని సమాజంలో రాణించాలని సూచించారు.మహిళలంతా ఆర్థికంగా,బలంగా మారడంతో సామజిక,రాజకీయ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుతారు అని అన్నారు.అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు శాలువా,మెమొంటోతో అతిథులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే సతీమణి నాయిని నీలిమ,బీజేపి కార్పొరేటర్ గుజ్జుల వసంత,బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మలా శోభారాణి,బీసీ మహిళా సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ మహిళా రాష్ట్ర,జిల్లా నాయకురాలు సమత,సంధ్య, తార,గుంటి స్వప్న,సుశీల పూజిత, మానస,ప్రమోద బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసగాని అశోక్, అరేగంటి నాగరాజు,చిర్ర సుమన్,పంజాల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాటస్ఫూర్తితో

**-శ్రామిక మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం....**

**-మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకిద్దాం**

**-ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు నళిగంటి రత్నమాల**

**-కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** హనుమకొండ సౌత్ మండల కమిటీ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ మేకల రఘుపతి స్మారక భవనంలోకే వి పి ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి కెవిపి జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ అధ్యక్షతన జరిగిన సెమినార్ లో నళిగంటి రత్నమాల మరియు మందసంపత్ ఇరువురు మాట్లాడుతూ తమపై జరుగుతున్న దోపిడీ,పీడనలకు వ్యతిరేకంగా పని గంటల తగ్గింపుకు,పని పరిస్థితుల మెరుగుకై,వేతనాల పెంపుకై, ఓటు హక్కుకై సుదీర్ఘ పోరాటల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 115 ఏండ్ల చరిత్ర ఉందని, అంతకన్నా ఎక్కువ చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా మహిళల పోరాటాలకు ఉందన్నారు. తరతరాల నుండి మన సమాజంలో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయిలో వేళ్ళూలుకొని ఉండటంమూలాన మహిళలు అవమానాలకు, హింసకు, దాడులకు గురౌతూనే ఉన్నారన్నారు.శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోగతిని సాధించామని అభివృద్ధి వైపుకు దూసుకుపోతున్నామని మన పాలకులు చెప్పుకుంటున్నప్పటికీ మనువాద భావాజలం మనస్ఫూర్తి అడుగు జాడల్లో మతం పేరుతో కులం పేరుతో మహిళా హక్కులని కాలరాస్తున్నాయి పాలకవర్గాల పరిపాలన లో మహిళలు అన్ని రంగాలో అభివృద్ధి అవుతున్నారని పేపర్ ప్రకటనలో బహిరంగ సభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగస్వాములను అన్ని రంగాలో చేస్తున్నామని ప్రకటనల వరకే సరిపోతుంది.ఆడ పిల్లలపై, మహిళలపై అత్యాచారాలు, ప్రేమ వివాహాలు చేసుకుంటే కుల దృహంకార హత్యలు కుల బహిష్కరణ లు అవమానాలు దాడులు పెరిగి పోతున్న యని మహిళకు రక్షణ లేకుండా పోయిందాన వారు ఆవేదన వక్త పరిచారు.ఈ కార్యక్రమంలో ఐ డి డబ్లు వి ఎ జిల్లా నాయకులు సి ఐ టి యు, కే వి పి ఎస్ జిల్లానాయకులు ఆలకుంట మల్లయ్య,కోడే పాక సదానందం,మహిళా నాయకులు పగిడే రాని,నేత గాని భారతి,గడమల్ల విజయ సిరిమల్ల సుభద్ర నవ్య,సౌజన్య కూర్కు రజిత రాజమ్మ ,100 మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# మగువే జగమంతా

**-మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు**
**-కేక్ కట్ చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి,విజయ దంపతులు**
**-వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఘన సన్మానం**



**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 8 (తరంగాలు)**
ఖమ్మం : మహిళలు ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ ముందుకు సాగాలని,ఇంటా...బయట అన్నింటా జగమంతా మగువే కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు కొంగర జ్యోతిర్మయి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఖమ్మం,పాలేరు నియోజకవర్గాలకు చెందిన వివిధ వర్గాల మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి విజయ దంపతులు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తూ.... సమాజ సేవకు తను వంతు పాటుపడుతున్న మహిళలను ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు,ఇతర మహిళలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జ్యోతి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరోజిని, కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దామా స్వరూప,కీసర పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి,తాళ్లూరి జ్యోతి,అమ్మ ఆశ్రమ నిర్వాహకురాలు మంజుల, పంచాయతీ సెక్రటరీ రాధా రాణి, తిరుపతమ్మ, రమాదేవి,ఇటికాల లత,రుడావత్ రమాదేవి,మాజీ సర్పంచ్ మౌనిక,శ్రావణి,సమీరా తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడమే లక్ష్యం




**మిర్యాలగూడ ఆర్సీ,08మార్చి,తరంగాలు:**
పరేడ్ గ్రౌండ్ సికింద్రాబాద్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ – మెప్మా , స్వయం సహాయక సంఘాల మహిళలతో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు వెళ్తున్న బస్సులను జండా ఊపి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ముందుగా మహిళలకందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని అన్నారు. మహిళలను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేసేందుకు మన ప్రజా ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని అన్నారు.

## పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర




**-స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయి**
**-బాలవికాస ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**
**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట,08మార్చి,తరంగాలు :**
పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుందని,కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల వికాస మహిళాభివృద్ధి అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి కేక్ కట్ చేయించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బాలవికాస తరఫున కష్టపడుతూ తన కుమారున్ని ఆర్మీలోకి చేర్చి దేశ పౌరునిగా తీర్చిదిద్దిన తల్లి సుగుణవ్వను ఎమ్మెల్యే శాలువా కప్పి సత్కరించారు.అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజును, బాలవికాస కన్వీనర్లను శాలువా కప్పి సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ శక్తి స్వరూపిణి స్త్రీ,బహుకృత రూపిణి స్త్రీ,బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ,మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు.తల్లిగా, తోబుట్టువుగా, భార్యగా,బిడ్డగా భిన్నరూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివని తెలిపారు.మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదన్నారు.ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకొంటుంటామని అది సత్యమన్నారు. స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయని అన్నారు.మానవ జాతికి మహిళ ఒక వరం. మహిళాభ్యుదయానికి చిత్తశుద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు.బాలవికాస సంస్థ నుంచి సుగుణవ్వ ఎలాగైతే కష్టపడి ఆమె కొడుకును ఆర్మీకి పంపించి దేశ సైనికులు తయారు చేసిందో మీరు కూడా శ్రీ శక్తి మహిళా శక్తితో ధైర్యాన్ని పెంపొందించుకునే ముందుకు వెళ్లాలని







ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిపిసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,వర్ధన్నపేట పాక్స్ చైర్మన్ కౌడకొని రాజేష్ ఖన్నా,వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆబ్బిడి రాజిరెడ్డి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,టౌన్ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్,వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తూల్ల రవి,మాజీ కౌన్సిలర్ సమ్మెట సుధీర్ గౌడ్,సీనియర్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి,ఎం.డి అఫ్సర్, పోశాల వెంకన్న గౌడ్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,పాక సుజాత, బాలవికాస సంఘం సభ్యులు,మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కోనారెడ్డి చెరువు ఆక్రమణపై చర్చకు కాంగ్రెస్ నాయకులు సిద్ధమా

**ఆధారాలతో నిరూపిస్తామని సవాల్ విసిరిన బిఆర్ఎస్ నాయకులు**





**వర్ధన్నపేట, 08మార్చి,తరంగాలు :**
కోనారెడ్డి చెరువు ఆక్రమణపై చర్చకు కాంగ్రెస్ నాయకులు సిద్ధమా అని బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి సవాల్ విసిరారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు అక్రమణకు గురైందని చెప్పి ఇటీవల జరిగిన ప్రెస్ మీట్ లో చెప్పడం జరిగిందని దానిలో భాగంగానే ఆర్టిఐ ద్వారా మండల తహసీల్దార్ కార్యాలయం నుండి తీసుకున్న సమాచారం మేరకు వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు మత్తడి 234 మీటర్లు ఉండగా ప్రస్తుతం అది 50 మీటర్లకే పరిమితమైందని,మిగతా భూమి అక్రమణకు గురైంది అని తెలిపారు.అదేవిధంగా కోణారెడ్డి చెరువు నుండి దమ్మన్నపేటకు వెళ్లాల్సిన దారి కూడా ఆక్రమణకు గురి కావడం జరిగిందన్నారు.సుమారు 487 ఎకరాలు విస్తీర్ణం గల కోనారెడ్డి చెరువు చుట్టుప్రక్కల అక్రమణకు గురైందని చెప్పడం జరిగిందన్నారు.అదే మాటకు తాము కట్టుబడి ఉన్నామని,దీనిపైన తమ దగ్గర ఉన్న ఆర్టిఐ ప్రతులు మీడియాకు ఇవ్వడం జరుగుతుందని,కాంగ్రెస్ నాయకులు కోరినట్లయితే వారికి కూడా ఎప్పుడంటే అప్పుడు ఇస్తామని, సవాల్ కు కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్,ఆత్మ మాజీ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు,దేవస్థానం మాజీ చైర్మన్ సిలివేరు కుమారస్వామి యాదవ్,తుమ్మల యాకయ్య,మార్త సారంగపాణి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండీ ఆజిమ్,యూత్ అధ్యక్షులు తిరుపతి సురేష్,మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,పిట్టల రాజు,కందుగుల నరసయ్య,కొండేటి సంపత్,సింగర పోయిన రాజశేఖర్,తుమ్మల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు**





**వర్ధన్నపేట,08మార్చి,తరంగాలు :**
పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.శనివారం వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట మండల,టౌన్ పరిధిలోని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు 21 మందికి 21లక్షల 2 వేల 436 రూపాయల విలువ చెక్కులను, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ 33 చెక్కులు 8లక్షల 87వేల 500 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఎల్ఓసిల ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి 60 మంది లబ్ధిదారులకు 2కోటి 25లక్షల 19 వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులు నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 1500 చెక్కులు సుమారు 5కోట్ల 39 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా 1483 మంది లబ్ధిదారులకు 14 కోట్ల 84 లక్షల 72 వేల 28 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశములు కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం చేత కృషి చేస్తామన్నారు.గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు.బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు.నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి



పథకం,సీఎంఆర్ఎఫ్ లో బీఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడ్డారని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,వరంగల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు తూల్ల రవి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్, మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, తుమ్మల రవీందర్,నాయకులు బండారి సతీష్ గౌడ్, మహిళా నాయకులు తీగల సునీతా గౌడ్,పాక సుజాత, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే దేశ అభివృద్ధి సాధ్యం

**మహిళల ఆలోచనలను ఆచరణలో పెట్టే స్థాయికి చేరాలి**

**కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి**





**హనుమకొండ,08మార్చి, తరంగాలు :** మహిళా సాధికారతలోనే కుటుంబం,సమాజం,దేశ అభివృద్ధి దాగి ఉందని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హనుమకొండ నక్కలగుట్టలోని అంధ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అంధ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి హాజరై మాట్లాడారు.మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని,మహిళల ఆలోచనలను ఆచరణలో పెట్టే స్థాయికి చేరితేనే నిజమైన మహిళా దినోత్సవం అన్నారు.అందులై ఉండి ఉద్యోగం చేసే స్థాయికి చేరిన మీరు అందరికి స్ఫూర్తిదాయకమని, నిజమైన మహిళా సాధికారతకు అర్థం మీరు అన్నారు.అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. రెడ్ క్రాస్,స్పందన,వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ హన్మకొండ ఆర్గనైజేషన్ నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమాలల్లో డాక్టర్ అనితా రెడ్డి అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అంధ ఉద్యోగుల సంఘం బాద్యులు కమల,రాజు,కృష్ణ, రవి,అశ్వినీ,రమ,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సత్య శారద దేవిని సన్మానించిన యూత్ కాంగ్రెస్ నేత కుల్ల యాకాంతం




**వర్దన్నపేట,08మార్చి,తరంగాలు** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవిని యువజన కాంగ్రెస్ వర్దన్నపేట మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శనివారం మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ళ భూమి పూజ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సత్య శారద దేవిని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానుప్రసాద్ ఆధ్వర్యంలో మహిళా నేతలకు సన్మానం



**వర్దన్నపేట,08మార్చి,తరంగాలు :** యువజన కాంగ్రెస్ వర్దన్నపేట మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లను ఘనంగా సన్మానించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాలమేరకు వర్దన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మహిళా నాయకులకు భానుప్రసాద్ శాలువా కప్పి సన్మానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు తీగల సునీతా గౌడ్,లింగం రజిత రెడ్డి,పాక సుజాత, భూక్యా శ్రీలత,తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాకారం













**-ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు**

**-ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నాగరాజు,జిల్లా కలెక్టర్ సత్య శారద**

**వర్దన్నపేట,08మార్చి,తరంగాలు :** పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాకారం అవుతుందని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.శనివారం మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవితో కలిసి హాజరై ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి,సీఈఓ,హౌసింగ్ పీడీ,డిఈ,ఎంపీడీవో వెంకటరమణ,ఎంపీఓ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్లిన కారు









**-కళ్ళముందే భర్త ఇద్దరు పిల్లలను కోల్పోయిన తల్లి**



**వరంగల్,08మార్చి,తరంగాలు :** వరంగల్ జిల్లాలో సరదా ప్రయాణం తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదవశాత్తు ఓ కారు ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్లింది.ఈ ఘటనలో ఓ కుటుంబం మొత్తం గల్లంతయ్యింది.వరంగల్ జిల్లా ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ అతని భార్య,కుమార్తె,కుమారునితో కలిసి కారులో వెళు న్నారు. సంగెం మండలం తీగరాజుపల్లి సమీపంలోకి రాగానే కారు అదుపు తప్పింది.దీంతో నేరుగా ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్లింది కారు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.దీంతో సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు సహాయకచర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో సోమారపు ప్రవీణ్ కుటుంబం మొత్తం గల్లంతైంది.వెంటనే స్పందించిన గ్రామస్థులు ప్రవీణ్ భార్య కృష్ణవేణిని ప్రాణాలతో కాపాడారు. కొన ఉపిరితో కొట్టుమిట్టాడుతున్న కుమారుడిని రక్షించి హుటాహుటీన ఆసుపత్రికి తరలించారు. చివరికి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలుడు ప్రాణాలు కోల్పోయాడు.అయితే కాలువలో గల్లంతైన తండ్రీ కూతురు కోసం తీవ్రంగా గాలించగా చివరికి తండ్రి ప్రవీణ్, కూతురు హర్షిణి మృత దేహాలను వెలికితీశారు.కారు ప్రమాదానికి సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.మరోవైపు ఈ ప్రమాదంతో గాయపడ్డ తల్లి కృష్ణవేణి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.తన కుటుంబం కళ్ల ముందే ప్రాణాలు కోల్పోవడాన్ని జీర్ణించుకోలేక ఆ తల్లి తల్లడిల్లుతోంది. ప్రాణాలతో బయటపడిన ఆ తల్లి గుండెలు బాదుకుంటూ రోదిస్తోంది.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతిభ పాటవాలకు నిలయం

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**






**హైదరాబాద్, 8మార్చి, తరంగాలు :** బాలబాలికలు చదువుతో పాటుగా క్రీడల పట్ల కూడా ఇష్టం పెంచుకోవాలని, క్రీడారంగంలో కూడా అవకాశాలు మెండుగా ఉన్నాయని,మంచి భవిష్యత్తు ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఆటలు ఆడడం, వ్యాయామం చేయడం,కరాటే శిక్షణ పొందడం వల్ల ఫిట్ నెస్ పెరుగుతుందని, మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందుతుందన్నారు.సాయిరామ్,శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం నిర్వహించిన స్పోర్ట్స్ కార్నీవాల్ -2025 కు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.హైదరాబాద్ యూసఫ్ గూడ కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,విద్యార్థులలో స్నేహభావం,క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇంత మంచి కార్నీవాల్ ఏర్పాటు చేసిన యాజమాన్యం అభినందనీయమన్నారు.తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాలీబాల్ ఆటకు పెట్టింది పేరని, గ్రామానికి చెందిన వెంకట నారాయణ జాతీయ జట్టు కెప్టెన్ గా విశేష ప్రతిభ చూపారన్నారు.మన తెలంగాణకు చెందిన సాధుల మేఘన రైఫిల్ షూటింగ్,సిరాజుద్దీన్ క్రికెట్,నిఖత్ జరీన్ బాక్సింగ్, భద్రాచలం అమ్మాయి త్రిష,వరంగల్ నివాసి దీప్తి తమ ప్రతిభా పాటవాలతో అందరి మన్ననలు చూరగొంటున్నారని ఎంపీ వద్దిరాజు వివరించారు.వీరితో పాటు ప్రజ్ఞానంద,గుఖేష్,సానియా మీర్జా,గోపీచంద్, జ్వాల తదితర ప్రముఖ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని బాలబాలికలకు ఎంపీ రవిచంద్ర ఉద్బోధ చేశారు.జీవితంలో ఉన్నతంగా స్థిరపడినా కూడా తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవించాలని,మూలాలను మర్చిపోకుండా ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు విద్యార్థులకు హితవు పలికారు.కార్నీవాల్ కు హాజరయ్యేందుకు స్టేడియంకు చేరుకున్న ఎంపీ రవిచంద్రకు విద్యార్థినీ విద్యార్థులు కవాతు చేస్తూ,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు.తమ ఆటపాటలతో అందరిని అలరించారు,క్రీడలలో ప్రతిభ చూపిన వారికి ఎంపీ రవిచంద్ర బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు,ఆయన సన్నిహితులు రౌతు కనకయ్య,దిండిగాల రాజేందర్, వేములపల్లి వెంకటేశ్వరరావు,మంగళారపు లక్ష్మణ్ లను శ్రీరామ్,శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ రాజేశ్వరి, డైరెక్టర్ సాయినాథ్ నాయుడు తదితరులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.విద్యార్థినీ విద్యార్థుల చప్పట్లు, కేరింతలు, హర్షధ్వానాల మధ్య కార్నీవాల్ ఘనంగా జరిగింది.